
EVER LET UNITY AND LOVE PREVAIL
MANAVA SEVA

కీర్తిశేషులైన శ్రీ కంయుల శ్రీమన్నారాయణగారిచే స్థాపింపఁబడియె.

సంపుటము. II | మార్చి 1913. | సంచిక. 11

# మానవసేవ.

మత సంఘ పరిశ్రమ భాషావిషయములఁ జర్చించు

## సచిత్ర మాసపత్రిక

రాజమహేంద్రవరము

పత్రికాసంపాదకులు

నాళము కృష్ణారావు

సత్యవోలు అప్పారావు.

---

సత్యవోలు అప్పారావుచే

శ్రీవిద్యానిలయ ముద్రాశాలయందు

ముద్రింపించి ప్రకటింపఁబడియె.

రాజమహేంద్రవరము

1913.

# విషయములు


1. భక్తసంజీవని (భాగవతము) — నాళము కృష్ణారావుగారు.

2. ఆర్యసూక్తిముక్తావళి — సత్యవోలు అప్పారావుగారు.

3. మీరాబాయి — రాళ్లపల్లి అనంతకృష్ణశర్మగారు.


## II. సారస్వతము.


4. కర్ణభారము (నాటకము) — మానవల్లి రామకృష్ణకవిగారు. ఎమ్. ఏ.

5. పున్నాబాయి — సత్యవోలు అప్పారావుగారు.

6. హేలావతి — తల్లాప్రగడ సూర్యనారాయణరావుగారు.


7. ప్రభావతి — సూరాబత్తుల సూర్యనారాయణగారు.


## III. మతము—సంఘము.


8. బ్రాహ్మమతము — పాలపర్తి నరసింహముగారు.


## చిత్రపటములు.


శ్రీ రామవనవాసము.



శ్రీ రామవనవాసము.

## భగవన్నామసంకీర్తనము

క. తరణంబులు భవజలధికి,
హారణంబులు దురితలతల, కాగమముల కా
భరణంబు, లార్తజనులకు
శరణంబులు పరమపురుషసంస్మరణంబుల్ 63

క. ఉరుసంసారపయోనిధి
తరణంబులు, పాపపుంజహరణంబులు, శ్రీ
కరణంబులు, ముక్తిసమా
చరణంబులు దేవదేవుసంస్మరణంబుల్ 64

క. భూషణములు వాణికి, నఘ
పేషణములు, మృత్యుచిత్తభీషణములు, హృ
త్తోషణములు, కల్యాణవి
శేషణములు హరిగుణోపచితభాషణముల్ 65

క. అనుదినసంతోషణములు
జనితశ్రమతాపదుఃఖసంశోషణముల్
అనఘునిసంభాషణములు
మునిజనులకుఁ గర్ణయుగళములభూషణముల్ 66

క. మంతనములు సద్గతులకుఁ,
బొంతనములు ఘనము లైనపుణ్యముల, కిదా
నీంతనపూర్వమహాఘుని
కృంతనములు రామనామకృతి చింతనముల్ 67

క. పరిభూతవ్యథనంబులు
నిరుపమసంసారజలధినిర్మథనంబుల్
పరమేశ్వరకథనంబులు
హరిరక్షితసర్వలోకసరమిథునంబుల్ 68

క. దురితవిదూరునిమంగళ
చరితామృత మాత్మఁ గ్రోలుజనుఁ డితరకథా
గరళము గోరునె? హరిసం
స్మరణము జీవులకు నఖిలసౌఖ్యద మరయన్ 74

మ. నిరతం బై నిరవద్య మై నిఖిలచిన్నిర్మాణ మై నిత్య మై
నిరహంకారగుణాఢ్య మై నియమమై నిర్దోష మైనట్టిశ్రీ
హరినామస్మరణామృతం బెతఁడు ప్రత్యక్షంబు సేవించునో
మరణాంతంబున నట్టిసజ్జనునిధర్మం బేల స్వర్గం బగున్? 75

తరల. హరి నెఱుంగక యింటిలో బహుహాయనంబులు మత్తుఁ డై
పొరలుచుండెడివెట్టి ముక్తికిఁ బోవ నేర్చునె? వాఁడు సం
సరణముం బెడఁబాయఁ డెన్నఁడు; సత్య మీహరినామసం
స్మరణ మొక్కముహూర్తమాత్రము చాలు ముక్తిద మారయన్ 76

క. కులహీనుఁడు నారాయణ
విలసత్కథనములు గడఁక వినిపించినఁ ద
త్కులహీనతఁ బాసి మహో
జ్జ్వలకులజశ్రేయము బొందు సజ్జనుఁ డగుచున్ 77

ఉ. కూలినచోటఁ, గొట్టువడి కుందినచోట, మహాజ్వరాదులం
జేరిలినచోట, సర్పముఖపీడల నందినచోట, నార్తు లై
తూలినచోట, విష్ణు భవదూరునిఁ జేర్కొని రేని మీఁద న
క్కాలునియాతనావితతిఁ గానరు పూనరు దుఃఖభావముల్ 78

మ. అపశబ్దంబులఁ గూడియున్ హరిచరిత్రాలాపముల్ సర్వపా
పపరిత్యాగము సేయుఁ గావున హరిన్ భావించం బాడుచున్
జపముల్ సేయుచు వీనులన్ వినుచు నశ్రాంతంబు గీర్తించుచున్
దపసుల్ సాధులు ధన్యు లౌదురు గదా తత్త్వజ్ఞు లై నిత్యముక్తా 79

క. కామంబు, పుణ్యమార్గ
స్థేమంబు, మునీంద్రసాంద్రచేతోసరసీ
ధామంబు, విష్ణునిర్మల
నామంబుఁ దలంచువాఁడు నాథుఁడు గాఁడే 69

ఆ. మోక్షకామునకును మోక్షంబు సిద్ధించు
భవభయంబు లెల్లఁ బాసిపోవు
యోగిసంఘమునకు నుత్తమవ్రతములు
పరమపురుష నామవర్ణనములు 70

తే. ఏది జపియింప నమృత మై యెసఁగు చుండు
నేది సద్ధర్మపథ మని యెఱుఁగఁ దగిన
దదియె సద్భక్తియోగంబు నావహించు
మూర్తిమంతంబు దా హరికీర్తనంబు 71

సీ. ముక్తికాంతైకాంతమోహనకృత్యముల్ గేలిమై హరినామకీర్తనములు
సత్యలోకానందసౌభాగ్యయుక్తముల్ గేలిమై హరినామకీర్తనములు
మహితనిర్వాణసామ్రాజ్యాభిషిక్తముల్ గేలిమై హరినామకీర్తనములు
బహుకాలజనితతపఃఫలసారముల్ గేలిమై హరినామకీర్తనములు

తే. పుణ్యమూలంబు లనపాయపోషకంబు
లభిమతార్థంబు లజ్ఞానహరణకరము
లాగమాంతోపలబ్ధంబు లమృతసేవ
లార్తశుభములు హరినామకీర్తనములు 72

సీ. దారుణపాపకాంతారంబునకు నగ్నికీలలు హరినామకీర్తనములు
గురుకల్మషానీకక్రూరసర్పములకుఁ గేకులు హరినామకీర్తనములు
తీవ్రపాతకగాఢతిమిరంబునకు సూర్యకిరణముల్ హరినామకీర్తనములు
ఘోరకిల్బిషమదకుంజరసమితికిఁ గేసరుల్ హరినామకీర్తనములు

తే. మహితయోగోగ్రని  మాధివిధుల
నలరు యోగీంద్రవర ం నలవి కాని
భూరినిర్వాణసామ్రా జ్యభోగభాగ్య
ఖేలనంబులు హరినామ ర్తనములు 73

# భగవత్సేవ

క. పావనములు దురితలతా
లావనములు నిత్యమంగళప్రాభవసం
జీవనములు మునిజనసం
భావనములు దేవదేవుపదసేవనముల్ 80

క. పురుషుండు దవిలి చతుర్విధ
పురుషార్థశ్రీయ మాత్మఁ బొందెద ననినన్
ధరఁ దత్ప్రాప్తికి హేతువు
హరిపదసేవనము దక్క నన్యము గలదే? 81

క. చెడుఁ గరులు హరులు ధనములుఁ
జెడుదురు నిజసతులు సుతులుఁ జెడు చెనఁటులకుం;
జెడక మనునట్టిగుణములకుఁ
జెడనిపదార్థములు విష్ణుసేవానిరతుల్ 82

ఉ. ఇంచుక మాయ లేక మది నెప్పుడుఁ బాయనిభక్తితోడ వ
ర్తించుచు నెవ్వఁ డేని హరిదివ్యపదాంబుజసేవనంబు గా
వించు నతం డెఱుంగును బవిత్రమునీంద్రుల కైన దుర్లభో
దంచితమైనయాహరియుదారమహోద్భుతసత్త్వభావముల్ 83

సీ. చర్చింప నరుల కీజన్మకర్మాయుర్మనోవచనంబుల దేవదేవుఁ
డఖిలవిశ్వాత్మకుం డైనసర్వేశుఁడు విలసిల్లు భక్తి సేవింపఁబడిన
నవియ పో జన్మకర్మాయుర్మనోవచనములవ ధరణి నెన్నంగఁ దగును
పరమేశపాదసేవారహితము లైనజననోపనయనదీక్షాకృతంబు

తే. లైనజన్మంబు లేల? దీర్ఘాయు వేల?
వేదచోదిత యగుకర్మవితతి యేల?
జపతపశ్శ్రితవాగ్విలాసంబు లేల?
మహితనానావధానసామర్థ్య మేల? 84

తే. సత్యమునన భూతంబులు సంభవించు। నంద వర్తించు దానన యడఁగు నిది గు
ణత్రియాత్మకసత్యచరిత్రి మమల। బుద్ధులార సత్యంబుప్రసిద్ధి వినుఁడు. 444

చ. బలమును శౌర్యమున్ ముదముఁ బ్రాభవమున్ సుఖదుఃఖభాగితా
కలనముఁ జెల్మి సేఁతయును గాంక్షయు నొల్లమియుం బ్రితాపముం
గలహము నీర్ష్యయున్ బహువికల్పప్రభాషలుఁ గామినీజనం
బులయెడ గాఢరాగతయు బొంకును నుబ్బ రజఃప్రభూతముల్. 445

క. రాజసగుణములకుం గల। నైజ మెఱుఁగువారు తజ్జనకనైకృతముల్
దీజితములు గావింపఁగ। నోజ గలిగి శుభదవృత్తి నొందుదు రెందున్. 446

క. ధర్మార్థకామగోచర। కర్మములకు సాత్త్వికాదికప్రకరవికా
రోర్మ్యలు హేతువు లగు ని। ష్కర్మత కే తదవధూతి గారణము నుఁడీ. 447

క. సత్త్వము ప్రదీప మాపర। తత్త్వముఁ గాంచుటకుఁ గాన తత్సాధనతా
తత్త్వము వదలక చిత్తను। శుత్త్వకలిత మగు నెలవు గందురు కృతాత్ముల్. 448

క. శరనిధితరఁగలభంగిం। బొరిఁ బొరి నవ్యక్తమునన పుట్టు నడంగున్
సురనరధరణీరుహముఖ। చరాచరానేకభూతజాలము లెల్లన్. 449

క. తమము రజస్సుఁ దొఱఁగి స। త్త్వమునన రమియించి యగుణతత్త్వముఁ గని స
త్త్వమును దిగవిడుచు వైరా। గ్యమహితుఁ డగు మునివరుం డకల్మషులారా. 450

క. పరమం బనంగ వేదాం। తరహస్యాత్మకత వెలుఁగుతత్త్వంబు నిజం
బరయఁగ క్షేత్రజ్ఞుఁడ యను। పరిణతి గలయతఁడు సర్వపదవిదుఁడు నుఁడీ. 451

క. వృత్తివిశేషమునఁ జనిన। చిత్తము వెనుకఁ జని యందుఁ జేర్చి మనసు దా
నెత్తెఱఁగునకుం దివియమి। యుత్తమపురహస్య మండ్రు యోగమున మునుల్ 452

క. వినుఁ డవ్యక్తాంతం బగు। పని యెల్ల నవిద్య నొలయ బంధము మమతం
బనుపడిన మృత్యు వమృతం। బనఁ జను నది నిర్మమత్వ మారఁ గలిగినన్, 453

క. కోరికలకుఁ జొరక యసం। గారూఢత గలిగి యెల్లయందును సమతం
గూరినచిత్తంబులు గల। సారాత్మకు లీపథమునఁ జనుటకు శక్తుల్. 454

క. పురరక్షణము దృఢంబుగ। నరవర చేయంగ వలదె నమ్మఁ గలుగుస
త్పురుషుల నిడఁ దగుఁ గుడుపు ని। దుర మొదలగ [illegible]నిపనులతో [illegible]డరువు లరయన్

క. విను మంత్రిభేదమున వ। చ్చినకీడున కనఘ శాంతి [illegible]యు టరిది కా
వున మంత్రులతో మంత్రా। వననియమం బూఁ[illegible] చెప్ప వలయుం జూమ్మా. 456

క. న్యాయంబుతోడ వివిధో, పాయంబుల నర్థముల నుపార్జింపుము భూ
నాయక రాజ్యవిఘాతము, సేయుజనుల నెఱిఁగి చంపఁ జెఱుపఁగ వలయున్. 457

తే. దైవమానుషబలములు దఱిఁగి యుండు, నెవ్వరికి నెప్పు డప్పుడ యెసక మెసఁగ
వైర మతనితోఁ బాటింపవలయుఁ జెలుచు, టప్పనము గొను టర్హాశ్వ మరసియపుడ.

క. పగిడలమనసులు విరసము, లగుగతి నడపురిపురాజ్య మరసి విభిన్నం
బుగఁ జేసి కలఁచి పైకొని, జగతీవర కొనఁగ వలయు సౌకర్యము గన్. 459

ఆ. బలము లెసఁగ దైవబలమును గలిగి లో, గుట్టుచేటు లేనియట్టినృపతి
వలన మత్సరంబు వల దాశ్రయంబుచం, దంబు పొందువడయఁ దగు నృపాల. 460

క. పరుల గెలిచి నిర్భయముగ, ధరణిఁ బ్రజం గాచువరవు ధర్మపథమునం
బరిపాలించిన వెలయుం, గురువర కృప పెంపు వదలకుము ప్రజలయెడన్. 461

క. ఖనికి గలిగి రక్షించుచు, నమువున దయతోడిపాడినాయతు లెల్లం
గొనుచుఁ దగ నేలి పొగడొం, దినరాజున కుర్వి గామధేనువు గాదే. 462

క. నిత్యవిధిసద్వివేకము, సత్యవ్రతశీల ధర్మసారజ్ఞ భవ
న్మృత్యాకలితం బైనను, నిత్యంబును వృద్ధసేవ నియతి సలుపుమీ. 463

క. మనమునఁ దోఁచినదానము, లనుదినమును జేయుచును సమాశ్రితజనులం
బెనుచుచు బంధులఁ బ్రోచుచు, జననుతచరితమునఁ బరఁగు సౌజన్యనిధీ. 464

ఆ. వినుము దీర్ఘవైరవృత్తియుఁ గ్రోధచిం, తనము లేక వాక్కు మనము నొక్క
చంద మగుట సకలజనముల కనుబద్ధ, సంపదాప్తి పరమసాధనంబు. 465

క. ఖలమును బుద్ధియుఁ జేవయు, నలఘుమతీ యుల్లసిల్లు నగుకాలమునం
బొలియుం గాలవిపర్యయ, కలనంబున బుధుల కుబ్బుఁ గలఁకయుఁ గలవే. 466

సీ. శుచియును హంసుండు శుచిషత్తుఁ బరముండుఁ బరమేష్ఠియును నగుభవ్యుఁ గొలుతు
మునులును సురలు నెవ్వనియున్నరూ పెఱుంగరు సర్వవిదుని నప్పురుషుఁ గొలుతు
శ్రుతులు సెప్పఁగ మహామతులు దుఃఖౌషధంబుగ నెఱింగెడుపుణ్యమూర్తిఁ గొలుతు
లోకంబు లెల్లఁ గల్గుట నిల్చు టడఁగుట తనయంద యగుమహాత్మునిఁ గొలుతుఁ
తే. బక్షి రత్నచయంబుఁ ప్రపంచంబుఁ, బంజరము తాల్చు నారయుపాశ్రయముగ
నుండుచాడ్పున విశ్వ ం నుండుటకును, నాస్పదంబగుపుండరీకాక్షుఁ గొలుతు. 467

ఆ. హరి సహస్రశీర్షుఁ ము సహస్రాక్షుఁ, వేదమయుఁడు సహస్రపాదు నలఁతు
లైనవారికంటె నలఁతి పెద్దలకును, జాలఁ బెద్ద యగుదయాళుఁ గొలుతు. 468

ఉ. చిన్నటనుండియుం దనదుచిత్తమెఱుంగఁడె నాదుచెయ్వు? లే
నిన్నిదినంబు లయ్యె, నొకయింతయు నెన్నఁడు మేరఁ దప్పఁగాఁ
గన్నులఁ జూచె నొక్కొ? యవుఁగాములు లేకిటు లాజ్ఞ సేయఁగా
నున్నటు లుండి నాథున కయో! యెటు లాడెను నోరు సెప్పుమా! ౧౨౬

తే. అతఁడు భక్తి నొసంగినహార మెట్లు
వల దనఁగవచ్చు? నింతనె తలఁపరాని
యిట్టిబుద్ధులె? 'యిది నిజమే?' యటంచు
నింత యరయనివారి నిం కేమి చెప్ప? ౧౨౭

క. పతి యటు లానతి నిచ్చిన
మతియుతుఁడవు సద్వివేకమాన్యుఁడ వీవు
కృత్యము తగ దంచు నీవును
బ్రతి సెప్పకయుంట నాయభాగ్యము గాదే! ౧౨౮

చ. కటికిశనంబుచేఁ దగవు గా దని యెంచక నాథుఁడే ననున్
దటుకునఁ జంప నాజ్ఞ యిడినాఁ డఁట! యట్టులె రాజునాజ్ఞకున్
భటుఁడవు నీవు దాని నెఱపన్ దృఢనిశ్చయుఁ డౌచు వచ్చినా
వట! యిఁక నేను నేల సచివాగ్రిణి! చావఁగరాదు చెప్పుమా?" ౧౨౯

వ. అని పల్కి యక్కలికి యొక్కింతసే పూరక చింతించుచుండి మరల దిగ్గన
లేచి యప్రతిభుఁడై యున్నమంత్రిం గాంచి యిట్లనియె. ౧౩౦

చ. "అడలఁగ నేటి కింక? సచివాగ్రిణి! నీకును నాకు నాథుఁ డా
తఁడె కద! రాజునానతి సతంబును సేవకకోటి మీఱఁ జొ
ప్పడ దనుమాట నీ వెఱుఁగవా! మదిఁ బాయుము సందియం బిఁకన్
దడయఁగరాదు లెమ్ము! త్వరితంబుగఁ బోవుద మారియవ్వలన్." ౧౩౧

సీ. అనుచును బల్కి యవ్వనిత యప్పుడు దాన ముందుండు నడచుచుఁ బోవఁ జూచి
మంత్రియుఁ గడు దీనమానసుఁడై బదులాడఁ [illegible] లక తాను నరిగె వెంట
నట్లు వా రిద్దఱు నయ్యూరు విడిచి యెవ్వారికినిఁ దెలియక యరిగి యరిగి
దుర్గంబు దాటి నిసర్గభయంకరం బయి యున్నయొకకొండయడవి దాటి

ఆ. యొక్కచోటఁ జేరి రున్నతపర్వత । సానుతలమునుండి జారి యుపల
పలయవేగపతనదళితఝుళంఝుళ । న్నీర మగుతరంగిణీతటమున. ౧౩౨

మానవసేవాగ్రంథమాల 13.

# బాబాగురునానకుచరిత్రము.

ఇది

ఇ. సుబ్బకృష్ణయ్యచే

రచింపఁబడి

మానవసేవాపత్రికయందు

ప్రకటింపఁబడియె.

---

రాజమహేంద్రవరము.

శ్రీ విద్యానిలయ ముద్రాక్షరశాలయందు

ముద్రింపఁబడియె.

1913.

0 1 6 అణాలు.

క. అందు నిలిచి మంత్రిం గని
"యిం దెవ్వరు లేరు గాదె! యిఁక నీపనికిన్
దొందఱయె? కత్తికిం గళ
మందించెదఁ దండ్రి! తీర్పుమా పతియాజ్ఞన్.!" ౧౩౩

చ. అని యిటు పల్క, మంత్రి హృదయంబున నెంతగ ధైర్య మూఁది ని
ల్చిన నిలువంగలేక సడలెన్, వెనువెంటన కన్నులంకులన్
మునుకొని వేడిబాష్పకణముల్ నునుచెక్కుల దోఁగి పాఱె, భా
మినియును దెల్వి దప్పె, నెలమేను నొరంగె మహిం దటాలునన్. ౧౩౪

ఆ. ఆసతీలలామ యప్పుడు వొందెడు
నాయవస్థఁ గన్నులారఁ గాంచి
సహజకరుణుఁ డైనసచివుమనోభార
మెట్టు లున్నొ! చెప్ప నేరితరము? ౧౩౫

ఉ. "నీతి దొరంగి యాజ్ఞ ధరణీపతి యిచ్చిన నిచ్చెఁ గాక! యే
పాతక మెంచ కిప్పరమపావనిఁ జంపఁగ వచ్చినట్టినా
చేతులఁ బుండు వుట్టవలె! సిద్ధముగా వెనువెంట నిట్టియు
త్పాతముఁ జేయ వచ్చితివె! పాడయి పో విధికిఁ బాపబుద్ధమా!!" ౧౩౬

ఆ. అనుచుఁ బిచ్చియెత్తినట్టు లాసచివుండు
కత్తి నొక్కచేత నెత్తి, జాత
వడఁచి యొడ లెఱుంగ కానదియవ్వలఁ
బడెడురీతి విసరి పారవైచె. ౧౩౭

తే. "హరిహరీ! చూడఁ జాల నీయాగడంబు!
పోదు నెట కైన" యనుచు నప్పుడె యతండు
వెడల నుంకించి "యయ్యొ! యిప్పుడఁతి కెవరు
దిక్కు నేఁ బోయిన" నటంచుఁ దిరిగి మరల. ౧౩౮

ఆ. "ఇట్టినట్టడవిని నీఁ ప నొంటిగ
నెట్టు లేను విడిచి పోఁగువాఁడ!
నెదుర నిలిచి దుఃఖ మెట్టు లీయఁబలుకు
వృద్ధి సేయువాఁడ నింక?" యనుచు. ౧౩౯

చ. మరలఁ దలంచె "నీసకలమాన్యకు సెవ్వఁడు గీడు సెంచు ని
ష్కారుణుని నన్ను దక్కఁగ జగంబున ? నెన్నఁడు నిట్టిదుఃఖ మే
నరుగకయున్న నీసతికి నారదు, నే నొకఁ డిట్టు లేఁగినన్
మఱచి సుఖించు నెక్కడనొ మాధవుఁ గొల్చుచు నెట్టు లైననున్. ౧౮౦

మ. ఇతరం బెన్నక యెల్లకాలములయం దీతల్లి యెద్దాని నే
గతి యంచున్ భజియించె, నాసకలలోకత్రాణకారుణ్యవి
శ్రుతమా కృష్ణపదాంబుజాతియుగ మిచ్చో నమ్మహాసాధ్విఁ బ్రో
చుత ! నేఁ బోయెద నిల్వఁ జాల నిఁక ! " నంచుం జాల దీనాత్ముఁడై. ౧౮౧

క. మఱి మఱి చూచుచు, వెన్కకుఁ
దిరుగుచు, ముందునకు నేఁగి దిక్కులఁ గనుచున్
దెఱవ నటు లొంటిగ విడిచి
యరుగంగా లేక యరిగె నాతఁడు పురికిన్. ౧౮౨

వ. అంతఁ గొంతసేపునకు. ౧౮౩

చ. ,,తెలివిని దప్పి యొంటిగ సతీమణి యుండినఁ బల్కరించువా
రలు మఱి యెవ్వ రింతటియరణ్యమునందు " నటంచు సోదరుం
బలె లహరీసుశీతలకణంబులఁ గైకొని నెమ్మొగంబునన్
జిలుకుచు స్వేద దేర్చెఁ గృపచే బవమానకుమారుఁ డచ్చటన్. ౧౮౪

క. లేచి యప్పుడు నల్దిక్కులు
సూచి మీరాబాయి మంత్రిఁ జూడక పుడు దా
నాచోట "నక్కటా ! యిది
యేచిత్రం ? " బనుచు నాత్మ నెంతయు భీతిన్. ౧౮౫

క. "ననుఁ జంప కిట్లు కానన
మున నొంటిగ విడిచి యెటకుఁ బోయితి మంత్రీ ! "
యని యెలుఁగెత్తి పిలిచియును
గనుఁగొనఁగా లేక యింక గతి యే ? " మనుచున్. ౧౮౬

క. "నట్టడవి డించి యిటు ననుఁ
గట్టా ! యెటు వెడలిపోవఁ గాల్పడె ? నయో !
కట్టిడిమంత్రికి, నాకిది
యెట్టియభాగ్యంబొ ! యింక నే మనుదానన్ ! " ౧౮౭

వ. అని పలవించుచు నొక్కింత చింతించి యప్పటితనదశ తలఁపునకుఁ బాఱి విరక్తచిత్తయై. ౧౪౮

చ. "పతికి విమానరనైతి, నపవాదము నొందితి, నింక నెట్టులుం
బ్రతుకఁగ బోల, దూరక యెపాపము! నన్ దెగటార్చి యాతఁడున్
బతితుఁడు గాఁగ నేటి కిఁకఁ? బ్రాణము వీడఁగనున్న నాకు నీ
గతి గహనంబునన్ దెలివఁ గాఁ బని యేమి? తలంచి చూడఁగన్. ౧౪౯

క. తడసినయంతయుఁ నింకం
బుడమికి భారంబ! పాపపుంబొందిను నే
విడిచెద నియ్యేటన్ వడిఁ
బడవైచి" యటంచు లేచి భామిని యంతన్. ౧౫౦

చ. మనను దిటంబు సేసికొని మందగతిం జని యేటినీటిచెం
తన యొకచిన్నశాలిపయినన్ దగ నిల్చి "యకారణంబుగాఁ
దనువును వీడఁగావలెఁ గదా!" యని కుందుచు, నట్టు లానతి
చ్చిన నిజనాథునిం దనదుచిత్తమునందుఁ దలంచి ఖిన్నయై. ౧౫౧

మ. "నను బ్రాణంబుగఁ జూచుచుండితివె యిన్నాళ్ళున్ మనోనాథ! నీ
ఘనమౌ ప్రేమకు నెల్లఁ బాత్రమయి లోకం బెల్ల నన్ మెచ్చఁగా
మనుచుంటిం గద! యట్టినీయరిది ప్రేమం బింతయుం దప్పఁ జూ
డను లే కిట్టులు నిందుబ్రాణమును నేటం ద్రోయఁగాఁ జాలెనే? ౧౫౨

క. తనువును విడువఁగఁ జింతిం
పను, విడిచెద, నీవు నిజము మది నెపుడైనన్
గనుఁగొనిన నెంతవంతల
మను లోనయ్యెదవొ యయ్యొ కుందెద నాథా! ౧౫౩

చ. అనుచును జింత సేసి యవి యంతయు నేటికి నాకు నింకపై?"
యనుచును గంసవైరిచరణాంబుజయుగ్మము మానసంబునన్
ఘనతరభక్తి నిల్పి, కరకంజయుగంబును మోళి మోడ్చి యు
య్యానఘచరిత్ర నిశ్చయమునాతని వేడఁగసాగె నీగతిన్. ౧౫౪

మ. మలినం బయ్యెఁ గులంబు నాకతన; నామానంబు వోయెన్; జగం
బుల నింటింటను నన్ను దూఱఁగల; రేపుణ్యంబుఁ బాపంబునుం
గలలోనైనను గాన, నీవ యెఱుఁగంగా లేవె యో దేవ! యె
వ్వల నే నీయపవాదభారమును బోవంజేసి కాపాడవే! ౧౫౫

క. పడరానియిట్టినిందం
బడితిం, బతి చంప నెంచె, మాధవ! యింకన్
విడిచెద నసువుల, మనమున
నడలక నను జేయి విడువ వనునమ్మిక చేన్ ౧౫౬

క. నిను గలకాలము భజియిం
పను నే నోచుకొననైతి, మన్నించి యికన్
ఘనకరుణ నిప్పుడు నాపయిఁ
గొని నీచరణములఁ జేర్చికొమ్ము ముకుందా! ౧౫౭

శా. నీకల్యాణమయస్వరూపమును నే నిక్కంబు దర్శింపఁగా
నేకాలంబుననైనఁ గల్గు నని యెంతే నాసమై నుంటి, నీ
కో కారుణ్యము లేకపోయె! నిఁక నాకో యట్టు లయ్యెన్, దుదన్
నాకున్ నీచరణంబులందు నెడమైనం గొంత యీఁజాలవో! ౧౫౮

శా. నీతో నామను బెంపఁజాల నిఁకఁ దండ్రీ! సర్వము న్నీవ కాఁ
జేతోవీధి భజింతు, నింతయును నీచిత్తంబు రాకున్న నా
చేతన్ సాగున దేమి? యెందునకునైఁ జింతింప; నన్ ద్రోయుమా
పాతాళంబుననైనఁ బున్నెమును బాపం బెల్ల నీదే యగున్! ౧౫౯

* * * * * * *

చ. అని యిటులం దలంచునపు డంగనబంగరు మేను దళ్కు మం
చని, వెనువెంటఁ గాఱ్మొయిలునందు వెలుంగు మెఱుంగుదీవరీ
తిని నతితుంగభంగురనదీగతభంగచయాంతరంబులన్
గనుఁగొనుచున్నయట్లె మనకన్నులఁ గయ్యెఁ గటా! తటా న్! ౧౬౦

# పీఠిక

బ్రహ్మశ్రీ చిలకమర్తి లక్ష్మీనరసింహముగారిచే రచింపఁబడిన రాజస్థానకథావళి నుండి కథను గైకొని యీ చిన్నపొత్తము వ్రాసితి. రచన యైనపిదప నేను భక్తవిజయ మనుగ్రంథమును జూడఁ దటస్థించినది. అందలిమీరాబాయికి నీమీరాబాయికిని సంబంధ మేమియు లేదు. వేఱువిధముగఁ గూడ నీకథను గొందఱివలన వినియున్నాను. ఇందేమీరాబాయి సత్యయో నిక్కముగఁ జెప్పఁజాలను గాని యింగ్లీషులో నున్న రాజస్థాన చరిత్రను దెనిగించినవా రగుటచే బ్ర. శ్రీ. చి. లక్ష్మీనరసింహముగారి మీరాబాయియే సత్య యని యించుక నమ్మిక నాకుఁ గలదు. నాకన్నముందే హిందూసుందరీపత్రికా సంపాదకురా లగు శ్రీమతి మొసలిగంటి రామాబాయమ్మగారీకథనె పద్యకావ్యముగ వ్రాసిరి కాని నేను దానిఁ జూడలేదు. వారందఱును దీనిని మోదాంతముగనె రచియించియుందురు. పతిచే బహిష్కృతయై యేటఁ బడఁబోవునపుడు శ్రీకృష్ణుఁడు మీరాబాయి నుద్ధరించుటయు, నాపై నామె యోగినియై బృందావనమునఁ గాలము గడపె ననియు నున్నచరిత్రాంశ మంత నమ్మఁదగినది కాకుంటవలనను, రసభంజకము గావునను దానిఁ బాటింపక నేను దీని ఖేదాంతముగా వ్రాసితి. మనవారిలోన నేకులకీరీతి రుచింప దని యెఱుఁగుదు. ఇఁక దీనిని మోదాంతముగా రచింపవలయు నన్న మరల మీరాబాయికిని గుంభునకును గంటువేయవలయు. ఇది రసభంగమునకు హేతు వగు. అట్లు గాకున్న మీరాబాయి బ్రతికి వేఱుగ జీవించె నని వ్రాయవలయును. ఇంతకన్న నామె దేహము విడనాడె ననుటయే సర్వోత్తమముగదా! మంచివారందఱకును మంచియే కలుగునా? ఇట్లును నేల జరిగియుండరాదు? ఇంతకు నిది కావ్యము గాని చరిత్రము గాదే? ఇందు నామమునన నుండుమీరాబాయి ననుసరించి కథను ద్రిప్పవలెఁ గాని కథ ననుసరించి మీరాబాయిని ద్రిప్పుట సాధ్యమా!

రసపుష్టికై కొన్నిమార్పులు చేసినది గాక తుదకు సంపూర్ణ మగుకరుణరసము నిరర్గళముగ నిల్చినది గానఁ గొన్నిపాత్రములచరిత్ర యీపై నుడువక విడువవలసివచ్చినది. అట్లు వ్రాసి చదువరులకు విసుగు గల్గించుట పానకము ద్రావునపుడు పుల్ల నడ్డమిడినట్లు గదా! ఇంతకును అసలునకే మోసము వచ్చినపుడు వడ్డినిగూర్చి దుఃఖింప నేల?

దీనిని బలుమాఱు వీని యెన్నియోనూతనభావములు నాతో నిందుఁ జేర్పించి దీనికి వన్నెఁ దెచ్చినవారును, సర్వవిధముల మత్కవితాలతకు నుత్సాహసేకంబు సేసి పెంచు వారును మన్మిత్రశిరోమణులు నగు మ. రా. కట్టమంచి రామలింగారెడ్డి ఎం. ఏ గారికిని దీని వ్రాయుటకు మూలము జూపిన బ్ర. శ్రీ. చి. లక్ష్మీనరసింహము గారికిని, దీనిని కృపతో దమపత్రికయందు ముద్రింప నవకాశ మొసంగిన మానవసేవాపత్రికాసంపాద కులకును, ఆజన్మము నే నెంత కృతజ్ఞుఁడుగ నుండినను దీఱదు.

ఓపినకొలఁది శోధించియున్నాను. నాకన్ను మీఱినదోసంగు లించేనైన నున్న, సహృదయాగ్రగణ్యు లగుపండితులు కరుణించి నాకుం దెలిపిన సాధ్యమైనంత సవరింతు నని సవినయముగ విన్నవించెద. పీఠికాలేఖనపద్ధతి ననుసరించి ప్రార్థించితిఁ. గాని యిందువలనం బ్రయోజనము గానను. ఎఱిగినసుహృదయులు దోషములను మన్నింతురు గాని కవికిఁ దెలియఁజేయరు. ఇఁక నెఱుఁగనిదుర్హృదయులు గుణములనే దోషములుగ గ్రహించి వషట్కారముల కుపక్రమింతురు. ఇఁక మాకెఁ గరుణించి తప్పులఁ దెల్పువా రెవరు?

ఇట్లు

సహృదయాధీనుఁడు

రాళ్ళపల్లి అనంతకృష్ణశర్మ

మైసూరుమహారాజాగారి కలాశాలలోఁ

దెలుఁగుపండితుఁడు

మానవసేవాగ్రంథమాల 10.

# కురుపాండవదాయ భాగవిమర్శనము.

ఇది

కవిరాజ శ్రీపాదకృష్ణమూర్తిశాస్త్రిచే

రచింపఁబడి

మానవసేవాపత్రికయందు

ప్రకటింపఁబడియె.

రాజమహేంద్రవరము.

శ్రీ విద్యానిలయ ముద్రాక్షరశాలయందు

ముద్రింపఁబడియె.

1913.

వెల 0 1 6 అణాలు.

# ఉపోద్ఘాతము.

కేరళదేశలక్ష్మియింట నిగూఢకోశాగారము లయియుండిన భాసకృతిరత్నములు వెలువడి పండితకంఠపరిష్కారము లగుచుండుట పెక్కండ్రకు విదితమే కదా. ఇంచుమించు మూఁడుసంవత్సరములకుఁ బూర్వము స్వప్నవాసవదత్త ప్రతిజ్ఞాయౌగంధరాయణముల మాత్రము తాళపత్రప్రతుల సంపాదించి వానిరససంపదకు మెచ్చి తెనిఁగించియుంటిని. ఇటీవలఁ గార్యాంతరముగాఁ గేరళదేశమున కేతెంచి తక్కఁగలపదునొకొండురూపకములఁ జదివి యభూతపూర్వ మగు నానందమును జెంది వాని నెల్ల నల్పకాలములోఁ దెనిఁగించితిని. నే నెన్నఁ డాంధ్రీకరణమునకు దొరకొనఁ గోరకున్నను భాసరూపకములఁ బక్షపాతము సెంది యమ్మహాకవికి భక్తిపూర్వకముగా నర్చనాకుసుమములఁ బడఁచినట్లు భావించి యిక్కార్యమునకు సమకట్టితిం గాని గీర్వాణభాషలో నాకుఁ గల యత్యల్పపాండిత్యముచే నిట్టిపని నిర్వహింతునా యని యూహింపనైతి. నేఁటికాలమునఁ బెక్కండ్రు కవులు కాళిదాసాదులకృతులఁ దెనిఁగించి కరకౌశల మలవఱచుకొని మిన్నలయి యుండుటయు వారలును భాసరూపకములఁ దెనిఁగింపఁబోవుటయు నెఱిఁగియు, “నేరక యపకీర్తి జగతి నిలుపుట కాదే” యనుసత్యోక్తిప్రభావము గుర్తించియు నిట్లు సాహసించుట కేవల మాత్మవినోదార్థము కాని వైదుష్యస్పర్థఁ జేసి కాదు.

ఈరూపకముల ననువదించి మూలముతోఁ జదివి చూడఁగా సుప్రసిద్ధు లగు గాయనగాయనీజనములకంఠధ్వనికిని ననువాదినీయంత్రములలో నుప్పొల్లురాగవిశేషమునకును గలయంతరమే నామనంబునకు స్ఫురించెను. అయినను కోకిలాంగనాకంఠమాధుర్యమును విననోఁచనిభాగ్యహీనుండు రవివర్మచిత్రపటము కొని తేరలేక తేజోలేఖనమున సిద్ధమగుతత్ప్రతికృతులసౌందర్య మనుభవించురసికునింబోలెనే ప్రతివాదినీయంత్రముల వినుట సంభవించుఁగదా. అట్లె సంస్కృతభాషాభ్యాసము లేనికొందఱకి కివియు నించుక రుచికరము లగు నని తలంచుచున్నను నాయనువాదమున మూలాతిక్రమణము కొండొకచోట్లఁ గలుగుచుండును. అజ్ఞానవశమునఁ బెక్కుదోషములు నబద్ధములును

బొందియుండును. ఇరువదిసంవత్సరములుగాఁ బద్యరచనఁ బరిత్యజించినసాకిఁదియు దుర్ఘటమే యై యుండెను. కావున నిందుఁ బదబంధము పరుషమై యుండినఁ బండితులు క్షమింతురుగాక. కీర్తిసేన యనుకవయిత్రి, "క. చిరకాల మెడసి క్రిమ్మఱి నరుదెంచిన యాలువోలె నస్మత్కవితా। సరణి యనుకూలి గామియుఁ। దరతర మొదఁబాటుసేఁత తథ్యము మాకున్." అన్నట్లు లగునేమో.

దీనిలోనికథాభాగ మత్యల్పమే. కర్ణుఁడు యుద్ధభారమును వహించి పోరికలనికిఁ జొచ్చునవసరమున నింద్రుఁడు విప్రవేషముతోఁ గర్ణుఁ దఱిసి యతనివలనఁ గవచకుండలముల యాచించి కొనిపోవుటయే యిందుఁ బ్రధానాంశము. మనకు లభించిన భాసరూపకములలోనెల్ల నిదియె చాలఁ జిన్నది. ఇందును రససంపత్తి గలదు. భావిదశాసూచక మగుకర్ణునిచింతాకృతియు నతనియుదాత్తభావమును లోకధర్మవివృతియు నే యిందు రసవంతములైనవి. మూలమున మాలినీవృత్తములు పెక్కులు కర్ణునిహృదయపరితాపమునకుఁ దాళము లొత్తిన ట్లున్నవి. తచ్ఛిల్పకౌశలముఁ దెనుఁగునఁ దెచ్చుట నా కగ్గలంబయ్యె. పదునేనవపద్యమున నభినయశాస్త్రసంబంధవాచకములు పెక్కులుండుటంజేసి మూలములో నున్నసమాసము నట్లె తెనుఁగున నిలిపి రచింపవలసివచ్చె. దీనిలోనిగుణదోషములకు సహృదయులకారుణ్యమే యేడుగడ యని యీయాత్మప్రసంగము నింతటితో విరమింపఁ జేయుచున్నాను.

తిరువనంతపురము.
8 ఫిబ్రవరి 1913

మా. రామకృష్ణకవి.

శ్రీ

# కర్ణభారము

[నాంద్యంతమున సూత్రధారుఁడు ప్రవేశించును.]

సూత్ర—

ఉ. శ్రీనరసింహమూర్తిఁ దగఁ జేకొని పన్నగలోక దేవతా
దానవమానవాంగనలు దల్లడమంద భయాకులాత్ములై
తా నఖవజ్రపాళికల దైత్యునివక్షము చీల్చి దైత్యసం
తానబలంబు రూపడఁచుదైవ మొసంగెడు మీకు సంపదల్

ఇట్లార్యమిశ్రులతో విన్నవించెద. అహో! నేను విన్నవింపఁబోవుచో నేదో యొకశబ్దము వినవచ్చుచున్నది! కానీ, చూతము.

(తెరలో)

«మహారా జంగభూపతికి నివేదింపుఁడు నివేదింపుఁడు»

సూ— కానిమ్ము. తెలిసె.

క. సంగరము తుములమగుచుఁ జె
లంగఁగ విభ్రాంతి మదిఁ గలంగుచు భృత్యుం
డంగవిభుతోడఁ గౌరవ
పుంగవు పనిపూని చెప్పఁబోలెడు నరయన్.

(నిష్క్రమించును)

స్థాపన.

[భటుఁడు ప్రవేశించును]

భటు—ఓహో! మహారా జంగభూపతితో యుద్ధకాలము సమీపించె నని త్వరగా నివేదింపుఁడు.

చ. రథగజవాజు లెక్కి రణరంగమునన్ విజయుండు మున్నుగాఁ
బ్రథనమువంబుతోడ నరిరాజన్యసింహులు సింహనాదముల్
బృథివి యగల్పఁ జేయు విని బిట్టు సహింపక నాగకేతనుం
డధిగత మైనకోరిక రయంబున వెల్వడె నిప్డు పోరికిన్.

(పరిక్రమించి చూచి) అహా! ఇదె యంగరాజు సమరపరిచ్ఛదపరిష్కృతుండై శల్యరాజుతోఁ దనయిల్లు వెడలి యీదెసనే వచ్చుచున్నాఁడు. హా! ఏమిది! యుద్ధోత్సవముల ముందు నిలిచి లోకమునకు నిజపరాక్రమము చూపినయితనిహృదయమున మొదటఁ దిలువఁబడినయట్లు పరితాపము వెలకొనుచున్నది! ఇతఁడు—

చ. అతులమహోగ్రతేజుఁడు మహాహవవీరసరోగ్రయాయి య
ప్రతిహతశౌర్యుఁ డప్రతిమరాజ్యకళాప్రతిభుండు కర్ణుఁ డు
ద్ధతుఁ డిపు డేల మాటువడెఁ దాఁ బ్రకృతిద్యుతిమంతుఁ డయ్యు నా
తతఘనరాశిసంవృతనిదాఘవిభావసుమూర్తి చాడ్పునన్.

ఇఁక నతని సమీపించెద. (నిష్క్రమించును)

[పైఁ జెప్పినట్లు కర్ణుఁడు శల్యునితోడఁ బ్రవేశించును]

కర్ణ—

చ. అడరుమదీయతీక్ష్ణవిశిఖావళికిం గుఱిసేయ నేటి కీ
బడుగుల జీవశేషు లగుపార్థివులం? గురురాజుసైన్యముల్
గుడిచినదాకఁ జూపఁదగు ఘోరరణంబున సత్ప్రియంబుఁ గ
వ్వడి యొకఁ డీడు వచ్చు విలువంపఁగవచ్చినవీరగోష్ఠిలోన్.

శల్యరాజ, అర్జునుఁ డున్నచోటికే నారథముం దోలుము.

శల్యు—మంచిది. (తోలును)

కర్ణ—అక్కటా! ఏమిది!

ఉ. చండరణాంబులన్ మునిసి సాదినిషాదిరథిప్రవీరు లొం
డొండ కడంగి శస్త్రహతి నొండొరు మేనులఁ జీల్చుచుండఁగా
మండి లయాంతకాగ్రహసనంబుగ మార్తుర విక్రమించు నే
భండనవేళ సంకుచితభావుఁడ నై జడపాటు నెందితిన్.

(తనలో) అయ్యో! ఏమి యీకష్టము!

క. కమలాప్తుఁ వలనఁ గుంతీ
రమణికిఁ దొలిచూలు వీఁడు రాధేయుఁ డనన్
గ్రమ మెఱుఁగవచ్చె నింకన్
యమసుతభీమాదు లెల్ల ననుజుల నాకున్

(ప్రకాశముగా)

చ. ఇది రణవేళ క్రిక్కిఱిసె నింతకు నాకు సుయోధనుండు నె
మ్మది కెనలేనిప్రాపు మనుమన్నన నెల్లశుభంబు లిచ్చె నీ
యదియె గుణప్రకర్షసమయం బగు దైవము చెర్చె నమ్మికై
కొదవడె శిక్షితాస్త్రములు కూరి కలంచెడుఁ దల్లిమాటలున్.

ఓమద్రరాజ, నాయస్త్రవృత్తాంతమును వినుము.

శల్య—ఈవృత్తాంతమును విన నాకును గౌతూహలము గలదు.

కర్ణ—మునొక్కప్పుడు జామదగ్న్యునిపాలికిం బోయియుంటిని.

శల్య—అప్పుడేమయ్యె?

కర్ణ—అంత,

చ. వెలయుతటిల్లతాకపిలవిభ్రమతుంగజటాకలాపముల్
వెలువడునాత్మకాంతి పరివేషముగా వెలుఁగొందుగండ్రగొ
డ్డలి ముదు దాల్చి శుభ్రమకుటంబులు మాపినభార్గవాన్వయో
జ్జ్వలుకడ కేఁగి యమ్మునికిఁ జాఁగిలి మ్రొక్కి వినీతి నిల్చనా.

శల్య—తరువాత,

కర్ణ—అంత నప్పరశురాముఁడు నన్ను దీవించి నీ వెవ్వఁడ వేమికారణంబున వచ్చితి వని యడిగెను.

శల్య—అంత!

కర్ణ—"దేవ, అఖిలాస్త్రములశిక్షణము గోరి వచ్చితి" నని చెప్పితిని.

శల్య—పిదప?

కర్ణ—అంత "బ్రాహ్మణులకుంగాక క్షత్రియుల కుపదేశింప" నని యప్పూజ్యుండు పలికెను.

శల్య—అగును. అమ్మహామహునకు క్షత్రియులతోఁ బూర్వవైరము గలదు. తరువాత?

కర్ణ—నేను క్షత్రియుఁడఁ గా నని యస్త్రోపదేశ మారంభించితి.

శల్య—అంత నే మయ్యె?

కర్ణ—అంతఁ గొంతకాలము గడచినపిదప నొక్కనాడు ఫలమూలకుసుమసమిత్కుశాహరణార్థంబ పోవునాగురుభగవానుతోడ నడవికిం బోయితిని. అంత వనభ్రమణపరిశ్రాంతుఁడై గురుఁ డించుక నాతొడపైఁ దల యుంచుకొని నిద్రించెను. అంత.

చ. పడిగొన నూరుపన్ విధివశంబున వజ్రముఖంబు గుట్టఁగా
నొడుపున కోర్చితిన్ గడఁగి యొజ్జల మేల్కనుపంగ నోడి య
ప్పుడు జడ నెత్తురుం దడిసి భోరన లేచి యెఱింగి నన్నుఁ బె
ల్లడరుచు పాగ్నిఁ దిట్టెఁ దటి నాజిఁ గృతాస్త్రము లల్లఁబోవఁగాన్.

శల్య—అయ్యో! ఎంతకష్టములపా లయితివి!

కర్ణ—కావున నీయస్త్రవృత్తాంతము నించుక పరీక్షించెదను. (అట్లు చేసి) ఈయస్త్రములు నిర్వీర్యములువోలెఁ గానవచ్చుచున్నవి. మఱియు,

చ. ఇవె కడుదైన్య మొంది యడుగెత్తినచోటుల జాఱుచుండఁ దా
వివశములై తురంగములు వేమఱు నర్ధనిమీలితేక్షణ
వ్యసనితి సప్తపర్ణనిభవాసితదానజలార్ద్రసింధుర
ప్రవరము లిట్లు చూడు రణరంగనివర్తన వేఁడుచాడ్పునన్.

హా! శంఖదుందుభులును నిశ్శబ్దము లయ్యె!

శల్యు—అక్కటా! ఏమి యీయవస్థ!

కర్ణు—శల్యరాజ, ఏల విషాదపడియెదవు?

క. హతు లైనవారు స్వర్గ
స్థితు లగుదురు విజయలక్ష్మి చెందినచోటన్
వితత మగు యశము రెంటం
బ్రతిఫలబహుమతము రణముఁ బాటింపఁదగున్.

మఱియు,

క. సమరానివర్తనాశా
క్షమమునఁ జనుగరుడసత్వకాంభోజకులో
త్తమము లగునీతురంగము
లమరఁగ ననుఁ గాచు రక్ష కర్తృఁడ వేనిన్.

గోబ్రాహ్మణుల కక్షయ మగుఁగాక! పతివ్రతల కక్షయ మగుఁగాక! యుద్ధమునఁ బెడమొగము చూపనియోధపురుషుల కక్షయ మగుఁగాక! సన్నిహితకాలుఁడ నగునాకు నక్షయ మగుఁగాక. అదె శంఖధ్వని వినవచ్చెను. ఇంక నిదె—

చ. పరులకు దుష్ప్రవేశ మగుపాండుతనూజులమొగ్గరంబు నేఁ
జొరడిగి సత్యధర్మగుణశోభితు ధర్మజుఁ బట్టి కట్టి దు
ర్భరశరవర్ష వేగమునఁ బార్థుని నేలఁ బడంగ నేసి భీ
కరమృగరాజహీనవనకల్పముఁ జేసెద సుప్రవేశమై.

శల్యరాజ, ఇఁక రథ మెక్కుదము.

శల్యు—మంచిది.

(ఇద్దఱు రథారోహణ మభినయింతురు)

కర్ణు—శల్యరాజ, అర్జునుఁ డున్నచోటికి రథము నడపింపుము.

(తెరలో)

ఓకర్ణా, మహాభిక్షు వేఁడుచున్నాను!

కర్ణు—(విని) ఆహా! ఈశబ్ద మెంతబలిష్ఠమై యున్నది!

మ. మతి నూహింపఁగఁ గేవలస్వర్ణుఁడె శ్రీమంతుండ యా సత్ప్రభా
వతిరోధానత వీనిధీరమధురధ్వానంబు నాలించి యు
త్కృతకర్ణ స్తిమితాంచితాత్మపలిశగ్రీవాంచితాగ్రిస్వచి
త్రితరూపంబులయట్లు మాన్పడియెఁ జేరెం జేడె నాయశ్వముల్.

ఆబ్రాహ్మణునిఁ బిలువుము. కలదు వలదు. నేనె పిలచెదను. దేవా, ఇటు నిటు.

(బ్రాహ్మణరూపముతో నింద్రుఁడు ప్రవేశించును)

బ్రాహ్మ—ఓ మేఘములారా, సూర్యునితోడ నే మీరును గ్రమ్మతి పొందుడు. (కర్ణుని సమీపించి) ఓకర్ణా, మహాభిక్షువు వేఁడుచున్నాను.

కర్ణు—దేవా, గట్టిగా సంతోషించితి.

ఉ. భూమిఁ గృతార్థుఁడ నాగణన బొందితి నిప్పుడ సర్వరాజచూ
డామణిపద్మరాగమకుటద్యుతిరంజితపాదపీఠుఁడై
స్థేమయశంబు నెందితి విశిష్టధరాసురపాదపాంసుపూ
తామల మయ్యె మాళి భవదంఘ్రుల వ్రాలితి నేను గర్ణుఁడన్.

బ్రాహ్మ—(తనలో) నే నే మని చెప్పుదును? దీర్ఘాయువు గమ్మనిన దీర్ఘాయువే యగును. ఏమియు ననకున్న నన్ను మూఢుఁ డని పరిభవించు. కావున నీరెంటిఁ బరిత్యజించి యేమందును? కానీ, తోచెను. (ప్రకాశముగా) ఓకర్ణా, సూర్యునివలెఁ జంద్రునివలె, హిమవంతునివలె, సముద్రునివలె నీయశంబు చెలఁగుఁగాక.

కర్ణు—దేవా, దీర్ఘాయువు గమ్మని యేల యనరాదు! పోనిమ్ము. ఇదియును శుభమే. ఏలనఁగా—

చ. పురుషున కెల్లనేఁటలను బోలు గడింపఁగ ధర్మలక్ష్మి సు
స్థిరముగఁ, జంచలంబు లహిజిహ్వలువోలె నరేంద్రసంపదల్
పరమహితంబుగాఁ బురుషపాలనమాత్రము బుద్ధిఁ బూని భూ
వరులకుఁ బాడు దేహముల వర్ధిలుచుండు గుణప్రకర్షముల్.

దేవా, నీ వేమి గోరెదవు? నే నేమి యిత్తును!

బ్రాహ్మ—మహాభిక్షము వేఁడుచున్నాను.

కర్ణ—మీకు మహాభిక్షము నే యొసంగెద. వినుఁడు.

చ. అమృతసమానసద్గుణపయఃస్రుతధారల నించు, నోర్పుపై
నమరు, నిశాంతలక్ష్మి యని యందఱు మెత్తురు, హేమనద్ధశృం
గముల వెలుంగు, నిట్టి వనఁగాఁ దొలికానుపు మేలిగోసహ
స్రముఁ గడుపారఁగాఁ గుడిచి సాగెడుదూడలతోడ నిచ్చెదన్.

బ్రాహ్మ—గోసహస్రమా! ముహూర్తమాత్రము పాలు ద్రావెదను. ఒల్ల. కర్ణ, ఒల్ల.

కర్ణ—ఏమి! దేవా, ఒల్లరా? అయిన వినుండు.

ఉ. రాజుల మెచ్చుగొల్పి గ్రహరాజతురంగమభాతిఁ బొల్చి వీ
రాజుల నేర్పుపై మెలఁగి యాశుగవేగము మించి మాన్యకాం
భోజకులంబునం బొడమి పొల్పయి లక్షణయుక్తి రాజల
క్ష్మీజయసాధనం బగువిశిష్టతురంగమకోటి నిచ్చెదన్.

బ్రాహ్మ—గుఱ్ఱ మనియా? ముహూర్త మెక్కెదను. ఒల్ల. కర్ణ, ఒల్ల.

కర్ణ—ఒల్లరా యేమి? మతియొండు వినుఁడు.

ఉ. చారుకటస్రవన్మదవిసర్పిసుగంధము షట్పదైకసే
వారుచిరంబు తుంగగిరివారసమానము వారివాహగం
భీరరవం బుదాత్తరణభీకర మద్భరదంబు నైనస
ద్వారణరాజబృందము లవారిగ నిత్తు మనఃప్రియంబుగాన్.

బ్రాహ్మ—ఏనుఁ గనియా? ముహూర్త మెక్కెదను. ఒల్ల. కర్ణ, ఒల్ల.

కర్ణ—దేవా, ఒల్లరా యేమి! అట్లయినఁ బృథివియెల్ల జయించి యిచ్చెదను.

బ్రాహ్మ—పృథివితో నా కేమి పని?

కర్ణ—అట్లయిన నాయగ్నిష్టోమఫల మొసంగెద.

బ్రాహ్మ—దానితో నే నేమి చేయుదును?

కర్ణ—అయిన నాశిరస్సు త్రెంచి యిచ్చెదను.

బ్రాహ్మ—అహహా! అహహా!

కర్ణ—జడియకుఁడు, జడియకుఁడు. దేవర యనుగ్రహింపుఁడు. తులలేనిబంగార మిచ్చెద.

బ్రాహ్మ—తెమ్ము. పోయెదఁగాక! ఒల్ల, కర్ణా, ఒల్ల.

కర్ణ—వే ఱొక్కటి వినుఁడు.

చ. అవయవరక్షగాఁ బొడమినప్పుడ తోడన పుట్టె రాక్షస
ప్రవరులకున్ సుపర్వులకు భవ్యమహాస్త్రములెల్లఁ దాల్చియున్
దివియ నభేద్యమై ధరణిదేవకులోత్తమ పొల్చు నట్టియి
క్కవచముఁ గుండలద్వయముఁ గామితమేనియు మీకు నిచ్చెదన్:

బ్రాహ్మ—(హర్షముతో) తెమ్ము. తెమ్ము.

కర్ణ—(తనలో) ఇటియ యితనికోరికయై యుండును. ఇది మహాకపటబుద్ధి యగుకృష్ణునియుపాయమా యేమి? అదియూ నగుఁగాక. ఛీ! ఇతని శోధింపు టనుచితము. దీన సందియము లేదు. (ప్రకాశముగా) కైకొనుఁడు.

శల్య—అంగరాజ, ఈరా దీరాదు.

కర్ణ—శల్యరాజ, ఏల వారించెదవు? చూడుము.

ఉ. నేచినవిద్య లెల్లఁ జెడు నిష్ఫలమై చెడుకాలమైనఁ దా
నేచి సుబద్ధమూలకమహీరుహముల్ పడు నూఁచముట్టుగా
ఱాచిజలాశయంబులనె నాశిలు నీరులుఁ జేతులారఁ దాఁ
జూచి యొసంగ నగ్ని విధిచొప్పున వేల్చిన నట్ల నిల్చెడున్.

కావునఁ గైకొనుఁడు. (మేనఁ జించి యిచ్చును)

బ్రాహ్మ—(గ్రహించి తనలో) వీనిని గ్రహించితి. అర్జునవిజయార్థము సర్వదేవతలు కోరినదీని ననుష్ఠించితిని. కావున నేఁక నైరావత మెక్కి కర్ణార్జునులద్వంద్వయుద్ధము విలోకించెద. (నిష్క్రమించును)

శల్య—అంగరాజ, మోసపోయితివి.

కర్ణ—ఎవ్వనిచే?

శల్య—ఇంద్రునిచేత.

కర్ణ—కాదు కాదు. ఇంద్రుఁడె నావలన మోసపోయె. ఏలనఁగా,

ఉ. వాలి మహీసురేంద్రులు దినప్రతి కిత్తురు ముఖ్యభోక్తగా
వేలకొలందియజ్ఞములవేల్చెదునాహుతు లట్టివాఁడు దే
వాళికిఁ జక్రవర్తి యమరారికృతాంతుఁడు దేవతాగజా
స్ఫాలనకర్కశాంగుళియుఁ జాఁచి కరంబులఁ బొందె నర్థముల్

[దేవదూత విప్రవేషమునఁ బ్రవేశించును]

దేవ—ఓకర్ణా! కవచకుండలగ్రహణపశ్చాత్తాపంబునఁజేసి పురందరుం డనుగ్రహించి పాండవులలో నేకపురుషవధార్థ మమోఘ మగునీవిమల యనుశక్తి నొసఁగెఁ గైకొనుము.

కర్ణ—ఇవీ! ఇచ్చినదాని మరల గ్రహింప నొల్ల.

దేవ—కాదు. బ్రాహ్మణవచన మతిక్రమింపక గ్రహింపుము.

కర్ణ—బ్రాహ్మణవచన మనియా? నే నెన్నఁడు నతిక్రమించి యెఱుఁగ. నాకెప్పుడు లభించును?

దేవ—నీవు స్మరించినప్పుడె.

కర్ణ—మంచిది. నే ననుగ్రహింపఁబడితి. మీరు వీడ్కొనుఁడు.

దేవ—మంచిది. (నిష్క్రమించును)

కర్ణ—శల్యరాజ, ఇఁక రథ మెక్కుదము.

శల్య—మంచిది. (రథ మెక్కుదురు)

కర్ణ—అదే! శబ్దమువలె వినవచ్చుచున్నది. ఏమియై యుండును?

చ. ప్రళయసముద్రఘోషణనిభంబుగ శంఖరవంబు మ్రోసెడున్
జలరుహనాభుఁ డొండె భుజసారుఁడు ఫల్గునుఁ డొండె నొత్తె ని
మ్ముల యమపుత్రుఁ డొండె ననుమోఁత సహింపక కోపితాత్ముఁడై
బలముకొలంది మాఱుకొనుఁ బార్థుఁడు నిక్కము నేఁడు పోరిలోన్.

శల్యరాజ, అర్జునుఁ డున్నచోటికె నారథముఁ దోలుము.

శల్యు—కానిమ్ము.

(భరతవాక్యము)

క. కలిగెడు సంపద లెల్లెడఁ
దలఁగెడు దుర్దశలు ప్రజలు దైవాఱంగా
విలసిత రాజగుణంబుల
నిలఁ దక్కఁగ నేలు మానరేశ్వరుఁ డెలమిన్.

(నిష్క్రమింతురు)

కర్ణభారము ముగిసెను.

వన—ఏమీ! కుమారసింగుసేనల పున్నాబాయి రూపుమాపెనా? ఔరా! ఇది యాఁడుది గాదు. తరువాత నేమి జరిగినది?

హరి—తరువాత కుమారసింగునకుఁ దోఁడై కొంతసైన్యము వచ్చుటయు భిల్లులు వారిని గవిసి పోరునెడ పున్న కుమారసింగును దెగటార్చెను.

వన—హా! కుమారా! నావిషయమై నీవు పడరానిపాట్లు పడి నేఁ డాఁడుదాని చేతిలోఁ జావవలసి వచ్చెనా? నీవంటివిశ్వాసపరుఁడు మఱియొకఁడు లేఁడు. మానసింగు నిష్కారణముగఁ బగతుఁడైనను నే నధైర్యపడ లేదు. కాని నీమరణమువలన నధైర్యము జెందవలసివచ్చె. (అని హరిభట్టును జూచి) అయ్యా! కుమారసింగును జంపుచుండఁ దక్కినసేన యేమైనది?

హరి—అజమీరురాజు మానసింగు వచ్చి మనసైన్యముపైఁ బడి భీషణబాణజాలంబులఁ బెంపరలాడి సైన్యంబు దైన్యంబు నొందింప సేనానాయకు లెల్లరు నాతనిఁ గవిసిరి. మానసింగు తన్ను బరివేష్టించినపాశంబున కోపాటింపక మోహరించి పీనుఁగుఁ బెంటలు గావింపఁ దొడంగె. అట్టియెడ పున్న కుమారసింగును దాఁకి పదక్రమముఁ దప్పకుండ వీరవిహారము సల్పుచు నాతనియనుచరులు మెసవెను. కుమారసింగును గడతేర్చి పున్నాబాయి మానసింగును గవిసినపగర నుగ్గాడ నలయు నని తనసేనల కాన తిచ్చి కఠోరమార్గణంబులఁ బరపుచు వారిపైఁ బడెను. అంతట దేవరకు విన్నవింప వలయు నని సమరతలంబును వీడి నేను జనుదెంచితి.

అని విన్నవింప వనవీరుఁ డాహవభూమికి మరలఁ జని సేనానికాయంబులఁ గని భండనవార్తల వినిపింపు మని పలికి హరిభట్టును బంపెను.

హరిభట్టు రేనియానతి రణభూమికిఁ బయనమై పోయెను. అనంతరము వనవీరుఁడు రక్షకభటులలో నొక్కనిఁ బిలిచి చిత్తూరునకుఁ బోయి కోటలోఁ గాపున్న సైన్యమును తత్క్షణము తోడ్కొని రమ్మని యానతిచ్చి పంపి హరిభట్టురాక కెదురు చూచుచుఁ గూర్చుండెను. అప్పుడు క్రోధోద్రేకంబునఁ బోరాడురసపుత్త్రులముఖారుణకాంతియో యన నాకస మెఱ్ఱనారి యుండెను. ఉభయసైన్యంబులు నొండొంటితోఁ బెనంగి మహాట్టహాసంబుగ సంకులసమరము గావించునెడ రేగినదుమారంబుపగిది వనమహావృక్షశాఖాగ్రంబుల నలమికొనినయీరెండ ప్రకాశించుచుండెను. ప్రాణంబులఁ దృణప్రాయంబుగ నెంచి పోరురసపుత్త్రులమానససీమల నుప్పొంగు జయాకాంక్ష నా

జెట్లనీడ లతిదీర్ఘము లై యుండెను. వనవీరునకు రానున్నదుర్దశఁ జాటుచున్నదో యన్న టుల దిగంతంబుల నిరులు గవియసాగెను. అట్టియెడ సాయంకాల మైనను హరిభట్టు రా కుండుటకుఁ గారణ మే మై యుండు నని వనవీరుఁడు యోజించుచుండ హరిభట్టు ప్రవేశించి రేనియెదుట నిలిచెను. వనవీరుఁడును హరిభట్టును జూచి నమస్కరించి యుచితాసనమునఁగూర్చుండఁబనిచి "అయ్యా! మనచమూసమూహంబుల క్షేమవార్త విన నుత్సహించుచున్నాఁడను. కావున జాగు సేయక నెఱింగింప వలయు" ననుటయు హరిభట్టు వనవీరునితో నిట్లు చెప్పం దొడంగె.

"అట్లు మీపంపున నే నాహవభూమికిఁ జనునప్పటికి దంజనపురాధినాథుఁడు విజయసింహుఁడు, నాల్వారుపప్రభువు కుంభుఁడు, జయపురాధీశ్వరుఁడు విక్రమసేనుఁడు, బికనీరుసంస్థానాధిపతి రత్నసింగు, మఱియు భరతపురము టొంకు బూంది జయసాల్మీ యరుపురాధినాథులు మహీపాలునకుఁ దోఁడై మనదళములఁ దాఁకిరి. ఆసంస్థానాధిపతులకుఁ దోఁడు భిల్లసేనలు పెచ్చుపెరిఁగి పచ్చముపాడు గావింపఁ దొడంగె. అట్టియెడ మన సేనానాయకులు తమదళముల నుత్సాహసంతములుగఁ జేసి దేహము లస్థిరము లగుట నెఱింగి చావునకు వెఱవక శత్రుసేనల నుగ్గాడుచుఁ గలహమునకుఁ గారణ మైనపున్నను బరిమార్చిరి. తోడనె శత్రుజనులు హాహాకారములు సేయుచుఁ గోపోద్దీపితు లై చెలరేఁగి యొక్కపెట్టున సేనానాయకులఁ గవిసి జస్వంతసింగును సంహరించిరి.

వన—అన్నా! జస్వంతసింగు చంపఁబడెనా? కుమారసింగు చనిపోయిన నితఁడుండెఁ గదా యని ధైర్యముతో మెలఁగుచుంటిని. కాని పున్నాబాయితోఁబాటు సంగునికుమారుఁడుఁ గూడ కడతేరెనా మిక్కిలి బాగుగ నుండును. తరువాత నేమి జరిగినది?

హరి—పున్న చంపఁబడినతోడనె యుదయసింగు నేలపై గుభాలునఁ జతికిలఁబడి పరిపరివిధముల దురపిల్ల సాగెను. నారాయణయోగియు వానిదుఃఖమును జూచి చింతించుచు నూరార్చుచు నడుమనడుమ వెనుకకుఁదిరిగి కన్నులనుండి తొఱఁగుబిందువులఁ దుడిచికొన దొడంగెను. రణభూమిని నెత్తుట జొత్తిల్లి యసురులఁ బాసి పడియున్న పున్నను బరివేష్టించి విలపించుచున్న సంస్థానాధిపతులను, నారాయణయోగిని, నుదయసింగును గాంచి మానసింగిట్లనియె. "అయ్యా! రణరంగమునఁ బోరాడి నిహతు వారిఁ గూర్చి విలపించుట ధర్మవిరుద్ధము. సమరమున కియ్యకొనినవారు నా

వెఱతురా? మన మందఱము నట్లు చంపఁబడఁదగినవారమే కావున లెండు. యుద్ధము గావింపుఁడు.'' ఆపలుకుల విని సంస్థానాధిపతులు మరల విలునమ్ముల బూని కొందఱును, ఖడ్గముల ధరియించి కొందఱును, హయములపై నధిరోహించి కొందఱును మనసేనల గవిసిరి. అంతట మనసేనానాయకులును శౌర్యగాంభీర్యములు మెఱయ వారిని దాకి పోరాడఁ జొచ్చిరి. కాని భిల్లసేనలు ప్రబలమై మనసైనికులధైర్యము డిందుపడఁ జేసెను. అట్లు కొంతవడి పోరాడి సూర్యాస్తమయ మగుట నుభయసేనలు సమరము సాలించి యాళువరిఁ జేరిరి.''.

అని హరిభట్టు పలికినతోడనె వనవీరుఁడు వానినిఁ జూచి "అయ్యా! చిత్తూరున నున్న సేనల రావించు చున్నాఁడ. తెల్లవాఱినతోడనె యాసేనల వెంటఁబెట్టుకొని నేను బాలికలనికిఁ బోయి రణము గావించి శత్రుసేనల జక్కాడంపఁ దలఁచినాఁడ. మనసేనానాయకులు రసపుత్త్రుల మాయోపాయంబున భేదించి సమరము గావింప సమర్థులు కారు. కాన నేఁ బోయి వారివ్యూహంబుల భేదించి నిముసములో నుదయసింగును బరిమార్చెద. కావున మీరు సేవకుల నిరువుర వెంటఁబెట్టుకొని నేఁడె పయనమై చిత్తూరునకుఁ బోయి యంతఃపురాంగనలకు ధైర్యము గొలుప వలయు'' నని పలికి హరిభట్టును బంపి నాటిరేయి యంతయు నుదయసింగును జంపునుపాయంబుల వెదకుచుఁ బన్నుండెను.

చిత్తూరులో నున్న సేనలు తెల్లవాఱుజామునకు వనవీరునిశిబిరమును జేరెను. చేరినతోడనె వనవీరుఁడు కాల్యకృత్యంబుల నిర్వర్తించుకొని కవచము ధరియించి హయముపై నధిరోహించి యాసేనల వెంటఁబెట్టుకొని పాలికలనికిఁ బోయెను. ఆతఁడు రణభూమిని జేరునప్పటికి నుభయసైన్యంబులు సంకులసమరము గావించుచుండెను. రణవీరులు పోరాడుచుండఁ గత్తులరాపిడి నగ్నికణములు రాలుచుండెను. నేల యంతయు రక్తముచేఁ దడిసియుండెను. తనసైన్యము దైన్యము నొంది పారిపోవుటకు సిద్ధముగ నుండెను. భిల్లులు కోలాహలధ్వనుల సేయుచు నుత్సాహముతోఁ బోరాడుచుండిరి. నారాయణయోగియు ఖడ్గము చేఁబూని శత్రుసేనల రూపుమాపుచుండ నుదయసింగు వానికిఁ దోడ్డై పరగ నుగ్గాడుచుండెను. అట్టియెడ వనవీరుఁడు తనసేనలఁ బురి
'ల్పుచు సమరరంగమున దుమికి శౌర్యము మెఱయఁ బోరాడఁ దొడంగెను. వనవీరుఁడు
'ంబున నిలిచినతోడనె సంస్థానాధిపతులు ధైర్యము వీడి జయకాంక్ష రోసిరి

ఆతఁడు మహావీరుఁ డగుట శత్రుసైన్యముల నొక్కపెట్టున నేలఁ గూలఁ జేయుచుండెను. పరరాజుల భయకంపితులఁ జేయ సాగెను. వనవీరుఁ డెంత ధైర్యముతోఁ బోరాడినను భిల్లసేనలు తఱుగుచుండుట లేదు. ఇట్లు కొంతవడి పోరాడునప్పటికిఁ దనసేన తఱిగి పోవుటయు పరసేన ప్రబలుచుండుటయుఁ గాంచి వనవీరుఁడు జయకాంక్ష వీడి సమరరంగంబునుండి పారిపోవ యత్నించెను. కాని భిల్లసేనలు జుట్టుకొని వానిపైఁ బడ నాతఁడు కదలఁజాలక కొంతవడి వారితోఁ బోరాడి తుదకుఁ బట్టుపడియెను. అంతట భిల్లనాయకుఁ డైన భైరవుఁడు వనవీరునిఁ బట్టుకొని నారాయణయోగియెదుట నిలిపెను. మహీపాలుఁడు మున్నగు సంస్థానాధిపతులు వానిని సంహరింపఁ జూచిరి. కాని యట్లు సంహరింపఁ దగదనియుఁ దొలుత రాజ్య మొసంగినవారు నేఁడు సంహరించుట న్యాయము కాదనియుఁ బలికి నారాయణయోగి వారిని వారించెను. తోడనె నారాయణయోగి వనవీరుని వెంటఁబెట్టుకొని యుదయసింగుతోఁ జిత్తూరునకుఁ బయనమయ్యెను. అంతట సంస్థానాధిపతులు రసపుత్రవీరులు వెంబడింపఁ గరతాళధ్వనులు సెలంగ జయజయారావములతో బయలుదేరి యుదయసింగు చిత్తూరుపురమునకుఁ బోయెను.

---

# పదియాఱవ ప్రకరణము

"ఉ. చండవిరోధివీరనృపసంఘముఁ ద్రుంచి తదీయమత్తవే
దండతురంగరత్నధనధాన్యముఖాఖిలవస్తుసంతతుల్
మెండుగ సార్వభౌముఁ డన మేదినిఁ గైకొని నిత్యవైభవా
ఖండలుఁ డై ప్రజ ల్గడు సుఖస్థితి నుండఁగ నేలె రాజ్యమున్."

—(రామరాజీయము)—

వనవీరుఁడు రణరంగమునఁ బట్టువడినాఁ డనువార్త చిత్తూరుపురజనులు వినినతోడనె మహానందము నొంది పుర మంతయు శోభాయమానముగఁ జేసిరి. పురవీధుల నెల్లెడలఁ దోరణంబులను బూలహారములను నలంకరించిరి. కొలువుకూటము హొంబట్టుజముకాణంబులతోడను నానావిధము లైనపుష్పములతోడను కాలాగరులేపంబులతోడను కర్పూరనీరాజనములతోడను బ్రకాశించునట్లు చేసిరి. ఆనాఁడు మాధవసేనుఁడు మహానందముతో మెలంగుచు నుదయసింగుమహారాణా యను చిత్తూరుసింహాసనమున నెప్పుడు ప్రతిష్ఠింతునా యని తమకపడు చుండెను. పురములోఁ గలపెద్దమనుష్యులను వెంటఁ బెట్టుకొని భేరీభాంకరణనాదములు సెలంగ మాధవసేనుఁ డూరువెలుపలకుఁ బోయి రేనిరాక కెదురుసూచు చుండెను. అంతట సంస్థానాధిపతులు వరుసగ నిలిచి కరతాళధ్వనుల సేయుచు నడచుచుండ సేనానికాయంబులు పదక్రమములు దప్పకుండ వెంబడింప మదగజంబుపై నధిరోహించి వచ్చుచు నుదయసింగు మాధవసేనునికట్టెదుటఁ గానవచ్చెను. మాధవసేనుఁడు హృదయసీమ నుప్పొంగుమహానందము పెంపునఁ గన్నులనుండి యానందబాష్పములు తొఱఁగుచుండ నుదయసింగును సమీపించి వానికంఠసీమ నొక కర్పూరహారము వైచి పురములోఁ బ్రవేశపెట్టెను. ఉదయసింగు పురము బ్రవేశించినతోడనె కాంతాజనంబులు వానికిఁ గర్పూరహారతు లొసంగి దీవించిరి. పురమువారాబాలగోపాలము నారేని వెంబడించి కరతాళధ్వనులు సేయుచు మహానందమున నోలలాడుచుండ మాధవసేనుండు హయముపై నధిరోహించి ముందు నడచుచు నుదయసింగును పురవీధుల నూరేగించి కోటలోఁ బ్రవేశపెట్టెను. కోటలోఁ బ్రవేశించి

మాధవసేనుఁ డుదయసింగును వెంటఁబెట్టుకొని సంస్థానాధిపతులు రసపుత్రులు పురవాసులు దన్యులు వెంబడింపఁ గొలువుకూటమునకుఁ జనియెను. చని మాధవసేనుఁ డుదయసింగుహస్తమును దనహస్తమునఁ బట్టుకొని రత్నసింహాసనమును సమీపించి సభాస్తారుల నవలోకించి యిట్లనియె.

"మహాజనులారా! నేఁడు చిరకాలమునుండి నాహృదయమున నడఁగియున్న విషయముల మీకు నివేదించుచున్నాఁడను. ఆవనవీరుఁడు నే డబద్ధమాడినను నీయుదయసింగును సంహరించుటకు సాహసించె ననియు, విక్రమజిత్తును జంపె ననియు, నాఁడు పున్న తనకుమారుని వనవీరునికత్తి కెరఁ జేసి యీబాలుని సంరక్షించె ననియు నే నెఱుంగుదు. కాని యుదయసింగు మహీపాలునిచేతను నారాయణయోగిచేతను నసాసా యనునీవర్తకునిచేతను సంరక్షింపఁబడుచుండె నని విని మిక్కిలి సంతసించితి. ఈవనవీరుఁడు తాను మీవారురాజ్యము శాశ్వతముగఁ బరిపాలింపవలయు ననునాసచేఁ జంపఁజూచినయీబాలుని పున్నాబాయి రక్షించి కీర్తి సంపాదించినది. అట్టిసాహసముఁ గావించినపున్న యీబాలునివిషయమై రణరంగమునఁ దనయసువులు ధారవోసి వీరస్వర్గము జూరకొనియెను. ఆమెకీర్తి లోకమున నాచంద్రతారార్కము నుండుఁగాక ! ఆమెవంటివిశ్వాసపరు లనేకులు బయలుదేరి దేశమును వెలయింపఁ జేయుదురు గాక! ఆనారీమతల్లి యీబాలుని మరల నీసింహాసనమునఁ గూర్చుండఁబెట్టి తాను మహానందముఁ బొందవలయు నని సంకల్పించె. కాని యామె కట్టిభాగ్యము లభించినది కాదు. కావున నే నీబాలుని యీసింహాసనమునఁ బ్రతిష్ఠించుచున్నాఁడను."

అని మాధవసేనుఁ డుపన్యసించి యుదయసింగును జిత్తూరుసింహాసనమునఁ బ్రతిష్ఠించెను. తోడనె సంస్థానాధిపతులు రసపుత్రవీరులుఁ బ్రజలు నంగీకారసూచకముగఁ గరతాళధ్వనులఁ జేయసాగిరి. ఆసమయమున వనవీరుఁడు దీనవదనమున ఖడ్గపాణు లైన భటులు పరివేష్టింపఁ గొలువుకూటమున నిలచి తనయవస్థ మాఱిపోయెఁ గదా యనియు పరులరాజ్యము నపహరింపఁ జూచినవారు భంగపడకమాన రనియుఁ దలంచి చింతింపఁ దొడంగెను. ఆసమయమున నెల్లరు రేనియానతిఁ గూర్చుండిరి. అనంతరము మహీపాలుఁడు లేచి పున్నాబాయి రణరంగమున వధియింపఁబడుటకుఁ జింతించి యుదయసింగును సంరక్షించువిషయమున నసాసా తనకుఁ దోడ్పడినందుకు వానిని మెచ్చుకొని తన

కృతజ్ఞతను దెలియఁ జేసెను. అంతట జయపాలుఁడు లేచి నారాయణయోగివేషమును
ధరియించి కష్టముల లెక్కసేయక కాఱడవులలో వసియించి యుదయసింగును సంరక్షిం
చిన మహీపాలునిమంత్రి యగువిష్ణుశర్మను బొగడఁ దొడంగెను. అంతట సంస్థానాధి
పతు లెల్లరు విష్ణుశర్మయొక్క నేర్పునకు మిక్కిలి సంతసించి వానిని బహూకరించిరి.
అనంతర మసానా లేచి రాణాసంగుఁడు తనకు మహోపకారములఁ గావించె ననియుఁ
దాను సంగునియందు విశ్వాసముఁ జూపుటకు బాలునికి సాయపడుట యొక లెక్క
లోనిది కా దనియుఁ బలికి చిత్తూరుపురమునఁ జిరకాలము వసియించి కష్టములపాలై
వనవీరునిమనోభావంబుల నెఱింగి నేడు గురునారాయణుఁ డని పిలువఁబడుచు హరిదాసుఁ
డను పేర వ్యవహరింపఁబడిన హరిప్రసాదును జను లెల్లరు గౌరవింపవలసి యుండు ననియు,
దన్యులకు నాయకుఁ డైన భైరవుఁడు కంటిని రెప్పవలె నెల్లవేళల నీబాలునిఁ గాపాడెను
గావున వందనీయుఁ డనియుఁ బలికి మాధవసేనుని ధైర్యమునఁ గాన మరల సంగునివంశ ముద్ధ
రింపఁబడె నని యుపన్యసించి కూర్చుండెను. అంతట విష్ణుశర్మ తాను పడినపాట్లు
ఫలించిన వనియు నుదయసింగును రాజ్యమునఁ బ్రతిష్ఠించుటచేఁ దాను ధన్యుఁ డయ్యె
ననియు నుపన్యసించి విక్రమసేనుని బొగడెను. విక్రమసేనుఁడు హరిప్రసాదును
మీవారురాజులకు మంత్రిగాఁ జేయవలయు నని కోరెను. తోడనె మానసింగు
హరిప్రసాదుఁడు రాజ్యమును నడపింపఁదగినవాఁడు కావున తప్పక సమ్మతింప
వలసినదే యని పలుక సంస్థానాధిపతు లెల్లరు నుదయసింగునకు హరిప్రసాదుఁడు
మంత్రిగ నుండుటకు సమ్మతించిరి. అనంతరము మాధవసేనుఁడు మహారాజులను
జూచి రాజధర్మము లొక్కసమయమున హానికరము లై కానిపించినను జివర ఫలదా
యకము లై తేజోవంతము లై విలసిల్లును గావున నుదయసింగును రాజ్యమునఁ బ్రతిష్ఠించు
విషయమున మీ రెల్లరు విశ్వాసముతో మెలంగి దుర్మార్గునిపాలనమును తొలగించినందు
నకు మిక్కిలి సంతసించుచున్నాఁడ ననియు నీయుదయసింగుమహారాణాకు మనమందఱ
మును నేడు మొదలు బద్ధుల మై యుండి వానియాజ్ఞ శిరసావహించి మెలంగుచుండ
వలయు ననియుఁ బరస్పరవిరోధములు గలిగి యొకరినొకరు సంహరించుకొనఁ జూచుటచే
నింతకాలమునుండియు దేశము క్షీణింపవలసివచ్చె ననియు మనలో మనము పోరాడు
చుండినచో నొరులు మనల నశింపఁ జేయఁ జూతురు కావున నైకమత్యము గలిగి మెలంగుట
శ్రేయోదాయకమనియు నట్లు మెలంగినయెడ నొరులు మీవారురాజ్యమును స్వాధీనముఁ

జేసికొనఁ జాలరనియు నుపన్యసించెను. మాధవసేనునియుపన్యాసము విని యుదయసింగు మహారాణా లేచి "రసపుత్రు లొండొరులతోఁ బోరాడుటచే విక్రమజిత్తును రాజ్యము నుండి తొలగించి వనవీరునకుఁ జిత్తూరుసింహాసన మొసంగి రనియు నాతఁడు గర్వాంధుఁ డై ప్రజలఁ బీడించు చుండె ననియు రాజునకు ప్రజ శరీరమువంటిది కావున ప్రజల క్షేమమున కై పాటుపడనివా రభివృద్ధి గానేర రనియుఁ బ్రజల సంరక్షించుటయే రాజునకు ధర్మ మనియు నట్లు సంరక్షించక ప్రజల మాయోపాయంబునఁ బీడించుచున్నవాఁడు కావున నీవనవీరుఁడు తప్పక నశించు ననియుఁ గొండలలో వసియించుకాలమున పున్నాబాయి తన కుపదేశించె ననియు నుపన్యసించి కూర్చుండెను. సభామంటపమునం గూర్చుండియున్నవనవీరుని రావించి మహీపాలుఁడు వెంటనే సకుటుంబముగ మీవారురాజ్యమును విడిచి పో వలయు నని యాజ్ఞాపించి సేవకులఁ బిలిచి కోటనుండి పారఁదోలవలసిన దని నియమించెను. వనవీరుఁడును రాజ్యభ్రష్టుఁ డై తనయవస్థను గూర్చి విలపించుచు సకుటుంబముగ దక్షిణహిందూస్థానమునకుఁ దరలిపోయెను. సంస్థానాధిపతు లుదయసింగును బ్రతిష్ఠించి తమసంస్థానములకుఁ బోయిరి. మాధవసేనుఁడు మున్నగుపురవాసులు సంగునివంశము నిలిచెఁ గదా యని సంతసించుచు నిండ్లకుఁ బోయిరి. ఉదయసింగుమహారాణాయుఁ దననిమిత్తము కన్నకొమరుని జంపుకొని కష్టములకు వెను దీయక కాఱడవుల వసియించి తనవిషయమై రణరంగమున నిలిచి పోరాడి వీరస్వర్గము జూఱకొన్న పున్నాబాయిపై విశ్వాసముంచి యామెను దనకులదైవతముగ భావించి యెల్ల వేళలఁ దలంచుకొనుచుఁ జిత్తూరుసింహాసనాసీనుఁ డై ప్రజానురంజకముగ నేల నేలెను.

మంత్రికుమారుఁడు పేరలయింటికి కనుదినమును వచ్చుచుఁ బోవుచుండెను. ఈరాకపోకలచే వారలయనురాగము దినదినాభివృద్ధిం గాంచెను. ఆమె పరిశ్రమ తక్కువ యయ్యును స్వతస్సిద్ధముగఁ దెలివితేటలు మంచివి యనియు, అట్టివి సర్వజన సామాన్య మయినవికా వనియుఁ గూడ నాతఁడు కనిపెట్టెను. కాని సాంగత్యదోషము మాత్రము తనపని తాను జేయకుండ విడుచునదికాకుండుటచే నామెబుద్ధికిఁ దగినంత వికాసము కలుగుచుండుట కవకాశము చిక్కినదిగాదు. అట్లు లయ్యును పేరల బుద్ధి వికసనమునకై తగినంతకృషి చేయకుండ విడచినదికాదు. దొరకినసాధనసంపత్తి యించు కంతయు నుపయోగమునకుఁ దెచ్చుకొనక యామె విడచినదిలేదు. చూపిన మట్టి కొనిపోయెడు తెలివితేఁట లేమో, ఆమె యత్నించినదియెల్ల నతిసూక్ష్మముగ లభ్యమగు చుండెను. అంటను ముట్టను రానిజాతియందు జన్మించిన దగుటచే మిగిలినజాతులవారివలె నామెకుఁ జదువ నవకాశము లేకుండెను. ఆమెయింటికి ప్రక్కను గొంతదూరమునఁ జదువు వచ్చినమహమ్మదీయునిగృహ మున్నది. ఆతనియొద్దఁ జేరి దేశచరిత్రయును మఱికొన్నియితరగ్రంథములును గ్రహించెను. బుద్ధిసూక్ష్మత గలది యగుటచే గురువు చెప్పలేనివిషయములుగూడఁ బ్రసక్తివెంబడి నామె గ్రహించుచుండెను.

ఈదినములలోవలె నప్పుడు హిందూదేశమున విద్య యుపేక్షభావమున లేదు, ప్రతిగ్రామమునందును చదువు దేశభాషానుసరణముగ బోధింపఁబడుచుండెడిది. ఈదినములలోఁ జదువురానివా రెంతయపురూపముగ నుండిరో, ఆదినములలో జదువురానివా రంతయరుదుగ నుండెడివారు. జ్ఞానము సర్వత్ర వెల్లివిరిసి యుండెడిది. అప్పటికి నిప్పటికి నీవిషయమునఁ గాలమును విప్లవమె జరిగిన దని చెప్పవచ్చును. ఇప్పుడు సర్వదేశములవారును ఐరోపాఖండమునే విద్యల కన్నిటికి మాతృస్థానముగఁ బరిగణించు చున్నారు. అట్టిఐరోపాఖండము కేవలవిద్యావిషయమున నంధకారమునఁ బడియున్న నాఁడు హిందూదేశము తత్వశాస్త్రవేత్తలచేత నిండియుండెడిది. ఒకప్పుడు గ్రీసు దేశము ఐరోపాఖండమునం దెల్ల తత్వశాస్త్రజ్ఞానమునకు వన్నెకెక్కియుండెడిది. హిందూ దేశము మొన్నటివఱకును, పరరాజులచేతఁ బడి పడినపాటులె లేక, ఆదినములలో వారు పొందినక్షీణదశయు లేక, యుండెనేని సాంఘికస్థితియందును, మేధావిశేషము నందును గ్రీసుదేశము అత్యున్నతదశ నందిననాటిస్థితిని వెన్నుదన్నియుండును.

"పూర్వచరిత్రములఁ బరికించితిమేని హిందూదేశమున దొరతనమువారు ప్రప్రథమమున శ్రద్ధ తీసికొని గమనించెడివిషయము ప్రజలవిద్యగాఁ గనుపట్టకమానదు. అప్పటిపరిపాలనమున ఏమాత్రము పెద్దగ్రామ మున్నను దొరతనమువారిసదుపులబడియైనను ఉపాధ్యాయుఁడు లేనియూరును లేదు. అప్పుడు మనచెన్నరాష్ట్రమునందు విజృంభించియుండెడువిద్యాపద్ధతి, అందలిసౌకర్యము, మూల్యసౌలభ్యము, ఫలాధిక్యము, మున్నగునవి యన్నియును గమనించి యొకశతాబ్దముక్రిందట మొట్టమొదట ఇంగ్లాండుదేశమువా రీపద్ధతుల ననుసరించిరి. ఆదేశమునం దుండెడిపద్ధతులను ఐరోపాఖండ మంతయు ననుసరించెను. పిల్లలు గలగృహస్థునకు మొట్టమొదట విధ్యుక్తక్రియ పిల్లవానికిఁ జదువు చెప్పించుట. అయిదవవత్సరము వచ్చెడిసరికి బడిలోనికిఁ దీసికొనిపోయి యొప్పగించవలసినదే. దేశమునకు దైవమునకును గూడ బ్రీతిగృహస్థుఁడును జేయవలసినమొదటి కర్తవ్య మియ్యది. అక్షరాభ్యాసము వారి కొకసంస్కారము. ప్రతిపంచాంగమునందును నిప్పటికిని దానికి ముహూర్తములు పెట్టఁబడుచుండును. పూర్వ మీయక్షరాభ్యాస దినము పదుగురకుఁ దెలియునట్లు లెక్కలలో లిఖింపఁబడియుండెడిది. ఆయక్షరాభ్యాస సమయమున గణేశస్తోత్రమును విద్యాధిదేవత యగుసరస్వతీస్తవమును జరుగును." *

మంత్రికుమారున కుదయించినమోహవికారములె హేలకును బయలుదేఱినవి.

ఒకనాఁడు గృహాంతరమున నున్నవనమున కెదురుగ వసారాలో మంత్రికుమారుఁడును హేలయుఁ గూర్చుండియుండిరి. అప్పుడు హేల నాతఁ డిట్లు పల్కరించెను.

మంత్రిక—"హేలా! నీవు నీతలిదండ్రులను విడచియుండఁగలవా?"

హేల—"అట్టియవసర మేమియుఁ గనపడదే!"

మంత్రిక—"నన్ను పరిహాసము చేయుచుంటివా?"

హేల—"పరిహాస మే మున్నది? మీమనస్సంకల్పము వికల్పకముకాదేని నేను వారిని విడువవలసినయంతటియావశ్యక మే మున్నది?"

మంత్రిక—"నీకు పెండ్లి యగు ననుకొనుము."

హేల—"అప్పుడును వారు నాతోడ నుండవచ్చును."

---

* హిందువులజాతీయవిద్యనుగూర్చి సర్ ఆలెగ్జాండర్ జాన్స్టన్ అనునతఁడు సిగ్రాంటు అనునాతనికిఁ బంపినలేఖలోనిసారాంశము.

మంత్రిణి—"నీ కిష్ట ముండిన, నీభర్త కిష్ట ముండవలదా?"

హేల—"నాకు ప్రాణప్రియము లయినవస్తువులయం దనురాగములేనివారలు నాయందుమాత్ర మేల యనురక్తు లయియుందురు? ఉందురో, వారియనురాగము గాఢానురాగము కానేరదు."

మంత్రిణి—"మీతలిదండ్రులు నీతోఁ గూడ నుండుట కసంగతము లయిన సాంగత్యములు మఱికొన్ని యుండవచ్చును."

హేల—"అవి యెట్టివో గోచరించుటలేదు."

మంత్రిణి—"పరిణయవిధులు లేకుండ నీయనుబంధము గాఢానుబంధముగ నుండు ననుకొనుము."

హేల—"అట్టియనుబంధము నా కుండనే యుండదు."

మంత్రిణి—"హేలా! పరిణయము కొన్నివిధముల ప్రతిబంధకముగ నుండును. అప్పుడప్పు డయ్యది చక్కనిహృదయానురాగములను మూలకుఁ ద్రోసి, యీయనుబంధ మేల వచ్చిపోయెనా యనుమనోవ్యథకు పాలుజేయును. అట్టియనుబంధము లేకుండ స్వేచ్ఛగ నీజన్మమును వెడలఁబుచ్చుమార్గమున కనుమతింపలేవా?"

హేల—"మీరు చెప్పినయనర్థములు కొన్నిపరిణయానుబంధమున కుండియుండవచ్చును. ఎన్నియనర్థము లున్నను, నాకుఁ బరిణయానుబంధముమీఁద నున్నరుచి మఱియొకదానియందు లేదు. ఉమ్మరావునియుంపుడుకత్తెనై యుండుటకన్న పంచమునకు భార్యనై యుండుట మేలు."

మంత్రిణి—"నీ వెప్పుడును బంచము నెవ్వరిని బెండ్లియాడ వని యనుకొన్నాను. నీతండ్రి నాతో నట్లు చెప్పినాఁడు."

హేల—"అం దబద్ధ మేమున్నది? దానినిబట్టియే నే నెప్పుడు నేయుమ్మరావునకును నుంపుడుకత్తెను గాఁబోవ నని తెలియవలసినదే?

మంత్రిణి—"హేలా! నాకు నీయం దనురాగ మున్న దన్నమాట చెప్పనక్కఱ లేదుగదా. అది యెంతగాఢముగ నున్నదో, యది యనుభవనీయమె గాని చెప్పశక్య మైనదిగాదు. ఒక్కటి చెప్పెదవా? నీకుఁ గూడ నాయం దట్టియనురాగము కలదా?

హేల—“మంత్రికుమారా! నేను నట్టిగోలను. ప్రపంచములోని కపటమార్గములును, అందందుఁ గలచిక్కులును నా కేమియును దెలియవు. ఒకటి మనమునఁ బెట్టుకొని వేఱొకటి బయటికిఁ జెప్పుట నాచేతఁ గాదు. ఉన్న దున్నట్లు చెప్పుటయే నాస్వభావము. సరళము లగు మీయనురాగవీక్షణములు నాహృదయమున తత్సమాదృశంబు లగు అనురాగబీజంబుల నాటి తమసాంగత్యపరిభావంబునఁ గ్రమక్రమంబుగ వానిని మొలక లెత్తించి యేపుగఁ బెనుపందొడంగె. ఎప్పు డయ్యవి తమమార్దవభావమును విసర్జించునో, ఆనిమిషమునఁ దమయెడ నాయాదరమును నిలిచిపోఁగలదు. గౌరవము లేకుండఁ బెఱిగినమోహము స్త్రీకి లజ్జాకరము గాని. శ్రేయోదాయకము గాదు.

మంత్రికు—“హేలా! నాయెడ నంతగాఢానురాగమును బెంపొందించి యున్న వారియెడ నాకు మాత్రము ఆదరము లేకుండఁ బోవు నని యె ట్లూహించఁగలవు? నీయెడ నా కుదయం బైనమోహ మిప్పుడు పరమావస్థను సమీపించుచున్నది. కాని సాంఘికము లగునంతరాయములు కొన్ని వచ్చి”—అని చెప్ప సంశయించెను.

మనోహారిణి యగుహేలమొగమున నామాటతో రక్తప్రసరణ మాగిపోయెను.

హేల—“సందేహించెద రేల? చెప్పుఁడు. మీమనసులో నున్న దేమియో విందము. ఇంతవఱ కొకరిమన స్సొకరు బయలుపెట్టుకొనినవెనుక దానికి దాపరిక మేల?

మంత్రికు—“హేలా! కారణము చెప్పినచో నీ వొప్పికొనకపో వని నాకు గట్టి నమ్మకము. ఎచ్చట నిష్కపట మైనయనురాగ ముండునో, అచ్చట ననుమానమునకుఁ జో టుండదు. నీవు మిక్కిలి బుద్ధిమంతురాలవు. నీజాతి దక్క నిన్ను నేఁ బరిణయ మగుటకు మఱి యంతరాయ మే ముండఁగలదు? అది నీకు నేఁ జెప్పవలయునా? అట్లు లొనరించితినో, నా దేశస్థులందఱు నన్ను పొడుచుకొనితిందురు. వారియాలుబిడ్డలందఱిలో నిన్ను మిక్కిలిచులకనగఁ జూతురు. నారాజ్యమంతయుఁ బోయినను నిన్నట్టియవమానమునకుఁ బాలుసేయ నామనసొప్పదు. ఈబాహ్యక్రియలు లేనంతమాత్రముచేత హృదయానుబంధమునకు వెల్తి యగునా? నలుగురును నే మనిపోయెదరో యనునడ్డంకి యొక్కటియె యిప్పుడు నన్నుఁ బట్టి పీకుచున్నది. అది లేకపోయినను, అత్యంత మైత్రిని మన మిద్దరమును మెలఁగవచ్చును. ఒకరిప్రాణమున కొకరు లంకెవేసికొనవచ్చును.

కాలము గాని మఱియొక్కటి గాని మనహృదయానుబంధము చెడ నేయనేరదు. ఈపరిణయానుబంధమునకుఁ గలయడ్డంకుల నటుంచి మన మిద్దరమును నేకముగ నుండుట నాయభిమతము.''

అని చెప్పునాతనిమాటల హేల మౌనముద్రితయై వినుచుండెను. మొగమున కళ లేకుండఁబోయెను. పెదవు లెండిపోయెను. కోపవికారముచే కట్లు అదరుచున్నవి. కాని యెక్కడ లేనిశాంతమును దెచ్చికొని తొట్రుపడకుండ నిట్లు పలుకందొడఁగెను:—

"మీప్రస్తుతావస్థనుబట్టి మీరు మాజాతిని నిందించుట కధికారము గల దనుమాట వాస్తవము. కాని మీయౌదార్య మట్టినీచకర్మమున కొడిగట్టకుండ నుండవలసియుండెను. స్త్రీలను నిందించుటయు నొక్క గొప్పతనమేనా? ఇన్నిదినములనుండి మీరు నాసాంగత్యము చేయుచుండితిరి. నాప్రవర్తనమును గనిపెట్టుచుండితిరి. స్త్రీ కుండవలసినసుగుణసంపత్తిలో నీషత్తయిన నాయెడ వెలివోయె నేమో తెలిసికొనలేకపోయితిరి. నాదేశవాసులలో నేను బహిష్కృతనే యగుదును. అయినను, కూఁటికి లేనిదానను మాత్రము గాను. మాభవనము మీ రెఱుంగనిది గాదు. అందు సౌఖ్యమునకుఁ గాని మఱి ప్రపంచవైభవమునకుఁ గాని లోప మీషత్తయినను గలదా? అట్టిస్థితిలో మహమ్మదీయప్రభుని హేయమగుమనోవికారమునకు నాగౌరవమును సమర్పింప నాయత్తపడుదు నని యెట్లు లూహించితిరి! ఇంక మీనాసాంగత్యము నేటితో సరి. ఇంక నీనిమిషమునుండి మన ముభయుల మకృతపరిచయులుగనె యుండవలయు.''

అని చెప్పి యాతఁడు చెప్పుప్రత్యుత్తరమునకై నిలువక గ్రక్కున నావసారాలో నుండి లోని కరిగెను.

తలిదండ్రులు హేలముఖవర్చస్సు చూచునప్పటికి, ఆశ్చర్యనిమగ్నులయిరి. ఆమె మొగము విన్నవోయినట్లుండెను. ఎప్పుడును జిఱునగవు తొలకాడుచుండు మొగంబున నేఁడు దైన్య మావేశమయ్యెను. చెక్కిలి తెల్లనడియెను. మంత్రికుమారుఁ డెప్పటివలె నామెను జూడవచ్చెను. కాని హేల యాతనికి దర్శన మొసంగదాయెను. తండ్రికిఁ దనవిచారకారణ మంతయును దెలియంబఱచెను. ఆమెనిశ్చితమునకుఁ దండ్రియు సంగీకరించి సొగసుకాడగుమునసల్మానుని దనయింటికి రానల దని చెప్పి పంపెను. మంత్రికుమారుఁడు తరువరి చాలసారులు సందర్శనమునకై ప్రయత్నించెను గాని యాతనికి మరల

నది లభింపదయ్యెను. ఆతనియొద్దనుండి చీట్లు వచ్చుచున్నవి. కాని వానిని విప్పనైన విప్పకుండఁ ద్రిప్పివేయుచుండిరి. వియోగమును నిరాకరణమును దటస్థమైనపుడు మఱింత యుద్రేకించుట మోహమునందలిదుర్గుణము. అంతటియుద్రేకమును గల్గించినయామనోహరరూపమును మరల నొక్కసారి చూడవలె నని యాతనికి గట్టిబుద్ధి పుట్టెను. అందులకై హేలతండ్రిని బతిమాలెను. ఆతఁడు వినిపించుకొనలేదు. తల్లితోఁ జెప్పి చూచెను. ఆమెయును జెవిని బెట్టదయ్యెను. ఆతనికి ఆత్రిత హెచ్చయ్యెను. ఆత్రత యెంత హెచ్చయ్యెనో, నిరాకరణముగూడ నంత బలమయ్యెను. హేల యాతనికి దర్శన మొసంగుటలేదు సరి గదా, ఆతనిసంబంధికుల నెవ్వరినిఁ గూడ నెదుటకు రాకుండఁ గొట్టుచుండెను.

ఇంతటితిరస్కారమును బొందుచున్నవాఁడు తనహృదయము నావైపునుండి మఱలింపవచ్చునా? అదియు నాతఁడు చేయఁడయ్యెను. పైపెచ్చు తనదేశవాసు లెవ్వరే మనుకొనినను ఆమెసాంగత్యమునుమాత్రము విసర్జింపక యెట్లైన నామెఁ జెట్టబట్టవలయు నని పరితపించుచుండెను.

హేల తఱుచు తచ్ఛాఖానగరములకుఁ బోవునాచారము గలదు. ఆమెతోఁ గూడ నొక్కపరిచారికమాత్రము కూడఁ బోవుచుండును. హిందూయువతులు తఱుచు బయట సంచరింపరే, యీమె యిట్లేల జేసె నందురా? హిందూస్త్రీలు తఱుచుగ విహారములు సేయరు గాని, తలపినయెడకు బహిరంగముగ రాకపోకలు సేయుట వారికి గర్హ్యము కాదు. వారికి ఘోషా లేదు గాని ఉచితలజ్జ లేకపోలేదు. బహిరంగసంచారము క్రీడావిహారములు స్త్రీలకాదరణపూర్వకములు గావు. ఆమె తఱుచు తిరుగుచుండినను నాటి సంభాషణమువెనుక మంత్రికుమారుఁ డెప్పుడును నామెకంటఁబడలేదు. హేలది మిగుల గంభీరభావము. నాటితిరస్కారము ఆమెకు మిక్కిలిగ మనస్సున నాటెను. ఆతఁడు కంటఁబడెనా, మునుపటికంటెఁ బదింతలుగ నాతని దిరస్కరింపనిశ్చయించుకొనినది. కనుపడకపోఁబట్టి యది తప్పిపోయినది.

ఒకనాటియుదయమున నామె యెక్కడికో పోయి మఱలివచ్చునప్పటికి గొంచెము ప్రొద్దుపోయినది. తలిదండ్రుల కాందోళనము ప్రారంభమయ్యెను. ప్రొద్దుగ్రుంకు వంతకును గూఁతురు గాని పరిచారిక గాని రాలేదు. రాత్రి పడినది. ప్రొద్దుకూడఁ

జాల పోయినది. భోజనపువేళ యతిక్రమించినది. అప్పటికిని రాలేదు. ఆరాత్రి వారికిఁ గంటికిఁ గూర్కు లేదు. రెండవదినమునను నట్లే జరిగినది. నాఁడును ఆమె రాదయ్యెను. దానితో తలిదండ్రులు తల్లడపడిరి. తమబిడ్డ యామహ్మదీయునికంటఁ బడియుండు ననియు, ఆతఁ డామెను బలిమిని బట్టి గొంపోయియుండు ననియు వా రనుమానపడిరి.

తండ్రి యావిచారసమయమున “ఈతనిదుస్తంత్రములలో నుండి నాబిడ్డను బయట వేయుట కొక్కయుపాయముమాత్రమే యున్నది. నే నిప్పుడు బోయి చక్రవర్తి పాదములపైఁ బడి నాబిడ్డను నా కిమ్మని వేడికొనియెదను. ఆతఁడు సాధుశీలుఁడు. కరుణాళుఁడు. ఆతనికి ధర్మదృష్టి కన్న దయాదృష్టి హెచ్చు. నాఁడు నేనాతనిప్రాణముల సంరక్షించితినన్నమాట మఱవఁడు. అందుమూలమున మంత్రికుమారుని నిర్బంధించి యైన నాబిడ్డను నా కిచ్చును” అని యనుకొనెను. తల్లి యామాటలు విని “అ వెక్కడిమాటలు? రాజులు తమసామంతులు జేసిననేరములను రచ్చలఁ బెట్టుదురా? అందున బహిష్కృతు లగువారిబిడ్డనుగూర్చి యింతకష్టము వా రేల గైకొందురు?”

కష్టదశల ననుభవించినవారికడ నుపకారవృత్తి యెక్కువగ నుండు నని నాకు గట్టి నమ్మకము. అయ్యది మంచిసుగుణముల నేర్పుటకుఁ దగినయవస్థ. రాజ్యపదభ్రష్టుఁడై కొన్నివత్సరములు చక్రవర్తి దేశద్రిమ్మరిగ సంచరించినవాఁడు. కష్టము లన్న నెట్టివియో యాతఁడు స్వయముగ ననుభవించినవాఁడు. మరల రాజ్యప్రాప్తి యాతని కొదవినవెనుక నీచక్రవర్తి మంచిసద్గుణసంపత్తి చూపుచున్నవాఁడు. ఇట్టిసమయమున నాతనిన్యాయపరిశీలతను గూర్చి యేల సంశయపడవలయును? నాయనుభవమువలన నే నాతని దయాళు వని యెఱుఁగుదును. అందఱునుగూడ నట్లే చెప్పికొనుచున్నారు.”

“సరే కాని మీకుఁ జక్రవర్తిదర్శన మెట్లు లభించును?”

“దర్బారుసమయమునఁ బోయి నే నాతనిపాదములపైఁ బడెదను. నాబిడ్డను నా కిప్పింపుఁ డని ప్రార్థించెదను. నాప్రాణ మెంతపనికిమాలినదైనను జనుల కందఱకు నుపచరించెడుప్రాణి నొక్కదాని నది సంరక్షించినది. ఈతఁ డిప్పుడు కోరునది యొక కష్టకార్య మైనను గాదు. ఈమాత్రపుపనికొఱకు నేఁ బ్రార్థించిన నాప్రార్థన మంత వ్యర్థమై పోవునా?

తండ్రియస్వస్థతకుఁ బరిమితిలేకుండెను. చక్రవర్తి దర్శనమునకు మఱుసటిదినము బోవ నిశ్చయించుకొనియెను. కాని తనకూఁతు నిప్పుడే చూతునో, ఇఁక నేచూతునో యని ప్రతిక్షణము నిరీక్షించుచుండెను. ఆయాశమాత్ర మాతని విడువకున్నది.

పోయి వచ్చెద. అచ్చట నిచ్చటిముచ్చటలనిశ్చితార్థంబును గప్పిపుచ్చి యిచ్చుకొనురీతిని
బ్రత్యుత్తర మొసంగెద. స్వేచ్ఛగఁ బ్రవర్తింపుఁ'' డనిన నవ్వాక్యంబుల విని మానవతు
లత్యంతానురాగంబున నుండ; హంసి వారలచే వీడ్కొలుపంబడి ప్రభావతియంద కేగి
మృదుభాషణంబుల "చెలువా! నీభాగ్యంబు నేనేమని వచియింతు? విచారింప నీపతి
నీపై ననురాగంబుచే నంపినలేఖ యని తెల్లంబయ్యె'' నన రాజపుత్రి "యేది యాకీరంబు?
ఏటి కిటకుఁ దోడితేక విడచితివి? అడుగవలసినదాని నెల్ల నడిగి ప్రత్యుత్తరంబు
పడసితివా? ఆకీరంబునకు నివాసం బెయ్యదియొ, ద్వారక కేమికారణంబున నేగినదియో
తెలిపినదియా?'' యనుటయు శుచిముఖి వారలం గాంచి "నావేర నీపతి వ్రాసినకమ్మ
నీపైఁ బ్రేమచే రచియింపఁబడినదని కీరంబువలన నెఱింగి సంతోషించితి; దానివిచారం
బేల? మన కందఁజేయవలసినపత్త్రిక యొరులచేఁ బడకుండ మనచేఁ జిక్కుటయే మనకుఁ
బదివేలు. రాగవల్లరీ! చదువుకొంటివే! ఆపత్త్రికయందు నేను విన్నచందంబున నున్నదియో
వేఱువిధంబున నున్నదియో!'' యన రాగవల్లరి "కమ్మయందు నేను బఠించినసమాచారంబు
నీవు విన్నచందంబుననె యున్నది. నేఁ జదువఁగూడ దని కాంబోలు ప్రభావతి పత్త్రిక
నొడిసిపట్టి బలిమిని పుచ్చుకొనియె''నన మరాళి "యది న్యాయంబె! మీఁదియంశంబు
మనకుం దెలియఁ దగినది కాదు. అనన్యప్రేమంబున నాసుందరాంగుఁ డేమేమి రచించి
యంపినవాఁడో! వాని నెల్ల వానిసతియె తిలకించి సంతోషసంపద లనుభవింపనిమ్ము.
'ప్రప్రభాభావతి' యని రచియించిన మేధావి యేమి వ్రాసినను వ్రాయఁగలండు.
ఆశ్చర్యము. పూర్వ మీసుందరిని వర్ణించుతరుణంబునఁ దా నభావంబుగ మాటలాడి
నెనువెంటనే చేపట్ట నెంచుట కార్యానుకూలమూలకం బయ్యె. యౌవనంబున నున్న
యీమదవతిరూపంబును వర్ణింప విని సుందరుం డాశ లేనివానివలె నటించుట కాతని
డెందంబు శిలయొ, కులిశమొ తెలియుట కేరితరంబు? అట్టివాఁ డోడంబడుటచే నీచెలి
కోరిక నెరవేఱుట నిశ్చయం'' బనిన విని ప్రభావతి హంసి కిట్లనియె. "అతం డనుమ
తించినను నాజనకుం డాతనియల్లుఁగనంబున కియ్యకొనవలయుఁ గదా? వజ్రనాభుని
యనుజ్ఞ లేనిదియే యాతం డీపురంబుఁ జొర ననువుపడదు. ఇంక నాకు సంకల్పసిద్ధి
యెట్లు?'' అని దిగులొందుమగువం గాంచి శుచిముఖి "యోమృగరాజమధ్యా! నీపలు
కులు నిశ్చయంబులు. నీవిభునియాగమనంబునకు నీతండ్రియనుజ్ఞ సంపాదించుసామర్థ్యంబు
నాకుఁ గలదు. ఆకార్యసాఫల్యంబునకు మీజనకునిసఖ్యంబు ముఖ్యంబు. సమయం
బెఱింగి నన్ను మీనాయనకడ వర్ణించి సముఖంబునకు రప్పింపఁ జేసితివేని; మీఁది

కార్యంబు బుద్ధివిశేషంబుచే నడపెద. దైవంబు తోడగుం గాక! పోయి వచ్చెద. ఈయుపవనసరోవరంబుననే వర్తించుదాన. పనిపడినం బిలిపింపు'' మని పలికి చనియె.

అనంతరంబు ప్రభావతి జనకుని చెంగటం బ్రసంగవశంబున "మనసరోవరంబునం జరియించుజలచరంబులలో శుచిముఖి యనుహంసాంగన విద్యావివేకంబుచే వఱలుచున్నది. దానిచాతుర్యంబును విని తీరవలయు'' నని ముచ్చటింప, దానవపతి పుత్రికమాటలు ముద్దు సేయుచు "అమ్మ! చూతము. మరాళిని రప్పింపు'' మన నట్లనె రప్పించి, "శుచిముఖీ! నీవిద్యావైశారద్యంబును వినవలయు నని మదీయజనకుండు వేడుకపడుచున్న వాఁడు. వివరింపు'' మన నదియును నమృతంపుసోన లొలుకుమృదుపదంబులచే వ్యాసగౌతమకాణాదసాంఖ్యశాస్త్రాంశంబుల నుడువుచు, బాధకంబులం బూర్వపక్షంబుం జేయుచు మతభేదంబులం గ్రోడీకరించి సిద్ధాంతంబుం జేయుచు, మతస్థాపనంబున న్యాయం బవలంబించి యన్యాయమతంబుల దూషించుచు, సకలశాస్త్రంబులమహిమల నగ్గడించి దానవుని వ్యామోహితుం జేసి యాతనిచే బాపురే యనిపించుకొనియె. కతిపయదివసంబులు గడువ వజ్రనాభుండు శుచిముఖి నవలోకించి "యింత లేవైనం గలవేని దెలియం బలుకు'' మన నాయంచ యించుక యోచించిన ట్లభినయించి "యెంతలెంతలు చోద్యంబు లైనను గనివినియుంటిని గాని యిట్టివాని నెందును జూచినది లేదు. విన నవధరింపుము. భద్రుం డనునటునినాట్యవిద్యాకౌశలంబు చూడందగ్గదియె కాని వచియింప సాధ్యంబు గా''దన విని యాతండు జూడ వేడుకపడి నటునిం బిలువు మన నట్లె యని ప్రభావతితోం బోయి వచ్చెద నని యామె తన్ను వెంబడింప "మదవతీ! నీమక్కువకాని నిట దెచ్చు నిమిత్తమే సుమీ యీపన్నుగడం బన్నినదాన'' నని పలికి సెలవు గొని ద్వారకకుం జనియె. అట కృష్ణునిం గాంచి నటునిం దెత్తు నని వచ్చుటయు, సునాభుతనయలు శారదవచనానుసారంబుగ, గదసాంబులం బరిణయంబు కా నుండుటయు నెఱింగించి దానవసంహారంబునకు వీరిరువురు ప్రద్యుమ్నునకుం దోడుపడం బనికివత్తు రని తెలిపి గోవిందునియభిమతంబును విని తదీయమతానుసారంబును బురంధరునకు విన్నవింప నాకంబున కేగుచుం బ్రద్యుమ్నునికడ కరిగి,

హంసి—చిలుకచేం బత్రిక నంపితి రే!

ప్ర—అది నీ కందినదియా?

హంసి—ఎవ్వరింగూర్చి యనిపితివో వారికె చేరినది.

ప్ర—ఆలేమ శుభంబుగ నున్నదియా?

హంసి.—ఉన్నది నీపై ప్రేమచేఁ గుందుచు.

ఈవిధంబున హంసి దానవపుత్రికతోఁ గతెంగించి "మాధవపుత్రా! మున్నా మే రూపంబును వర్ణించుతరి నీమనంబు తేటబడమిం జేసి యప్పటి కదియె చాలు నని యూరకొంటిని. ప్రభావతి యన్నదో పార్వతి యొసంగినచిత్రఫలకంబునం గలనీరూపంబునకుం దనిసి నిన్ను వరింపఁ దమకపడుచున్నది. నీకమ్మ యాక్షణంబున నందియుండదేని నింతకుమున్నె పంచత్వంబు నొందియుండును." అన విని ప్రద్యుమ్నుండు హంసితో "పోఁగలుగుదు నేని రెక్కలు గట్టుకొని యైన నాప్రదేశంబున వ్రాలవలయు నని యున్నది. ఏమి సేయుదు? ఆపురంబు నాయసురునియనుజ్ఞ లేక యేవారికిని జొరనశక్యం బని వినియుంటం జేసి వెనుదియ్యవలసె. అది యటుండ నిమ్ము. పురందరపురుషోత్తములచే యోజింపఁబడుకార్యమే మయ్యెఁ దెలుపు" మన మరాళి యాతనిం గాంచి "కుమారా! యాపురప్రవేశంబునకై చింత యావంతయు వలదు. ఆయుపాయంబు సర్వంబును నీజనకుండు స్థిరపరచియున్నవాఁడు. వజ్రనాభసంహారసాధనంబును నీయిష్టకార్యనిర్వాహణంబును గలసి రానున్నవనునట్లు నిశ్చయపరచితి. అందువిషయమై నీజనకుఁడు నిన్నుఁ బిలిపింపనున్నవాఁడు. ఈసమాచారంబు వజ్రికి విన్నవించి వజ్రపురంబునకుం జని తావకీనకార్యానుసరణబుద్ధిం బ్రవర్తింపుమనుఁ దుద నెగ్గించెద" నని పలికి యటనుండి కదలి చనియె.

పిమ్మట దేవకీనందనుండు ప్రద్యుమ్నగదసాంబులను బిలిపించి నిర్జరహితంబునకై వజ్రనాభనిర్మూలనంబు కర్తవ్యం బని పలికి నియోగించి యాపురం బితరులు చొర నసాధ్యం బని తెలిపి పురప్రవేశంబునకు కాదంబకాంత చెప్పినయుపాయంబుఁ దెలిపి ప్రద్యుమ్నుండు భద్రాఖ్యరూపంబును గదుండు సూత్రధారియాకారంబును సాంబుండు విదూషకవేషంబును దాల్చి పురిం బ్రవేశింపు డని పనిచిన, వారును బరస్పరసంతోషంబులతో నాట్యసామగ్రి సమకూర్చుకొని వజ్రపురప్రాంతశాఖానగరంబుల నాటకప్రయోగంబుల నెరపుచుండ, వజ్రనాభుండు విని వారలఁ దనపురంబులోనికి రప్పింప, వారద నెఱింగి రాజుం దర్శించి నాటకము లాడ మొదల గొని రంగస్థలం జేర్పరచి యాట సేనున్నతరి, శుచిముఖి యరుదెంచి ప్రభావతీచంద్రవతీగుణవతులకు పతులరాక తెలించి ప్రద్యుమ్నునికడ కేగి ప్రభావతి నీనాట్యంబును హర్మ్యంబుపై నుండి చూచు మేడం జూపి చనియె.

వజ్రనాభుండు మిత్రబంధుసందోహంబుతో రంగస్థలంబునకెదుట నొయ్యారంబుగ సభ నలంకరింప, కపటనాటకసూత్రధారి యగుగదుండును వచ్చి నాట్యారంభమునకై పంచమషడ్జమస్వరస్థాయిల కనుగుణరీతి గాత్రంబును సుతిమేళనంబు గావించి మర్దళనాదంబు రసపుష్టి సేయ డెబ్బదిరెండుమేళకర్తలకళలను జూపించి నాంది ముగింప ప్రద్యుమ్నుండు దాని నందికొని సప్తతాళయుక్తంబుగ నడపించుచు విషమతాళగతులం జూపించుచు స్వరయుక్తంబును దప్పనీక మెలంగి గంగావతరణాది పెక్కునాటకంబు లాడి నక్తంచరుల వ్యామోహితులం జేసి వారిసర్వస్వము సూచముట్టుగా దోచుకొనుచు మరాళవాక్యంబు మది నుంచి మేడవంకం జూపు నిగుడించుచు నామానవతిని మెప్పింపం దలంచి శ్లేషార్థంబుగ నిట్లనియె.

"సకలకళలచే నొప్పారినయో చెలిజాణ వజ్రనాభకులావతంసరత్నమ ప్రభావతి గ్రోషితకంటకం బగునీ మాయామాగసహితంబుగ నాపైం బర్వెం గానమానసుకృతంబు నేడు ఫలించినది. హంస చెప్పిననాటనుండియు నిను భజింప వేడుక పొడమినయది. నీయుయ్యాడింగంబు మనంబున కెక్కంగం జేసి యిష్టానుసారంబుగ మెలంగెద నేలికొను" మన ప్రభావతి విని లజ్జచే మొగంబు వంచుకొనం దదీయసాత్త్వికాభివ్యక్తి యగుచకారింగ త్రోయ్యాలి యసురనాయకతనూజం గనుంగొని "వింటివే! యాతనిమదిం గనుంగొంటివే! యామాటలయందలి యర్థద్వయచమత్కారంబు!" అన ప్రభావతి హంసి కిట్లనియె. "ప్రియచెలిపిడిగ నామంబును జేర్కొని నీపై నిచ్చచే వచ్చితి నని తెల్లంబుగ ముచ్చటించె. ఇవ్వచ్చె విశేషార్థం బేమి గలదు? ఒరులు విందు రనుభయం బించుకయును లేక యెల్లరకుం దెలియునట్లు వెల్లడిగ వచించుటచే చిత్తచాంచల్యంబు వొడమినయట్లు పొడకట్టెడిని. నాకెక్కృత్యం బేటు లున్నదియో యేలుంగం జాల" నని చింతింప శుచిముఖి యాశశిముఖినిం గాంచి "యోసతీ! నీప్రియుండు పతిజాణ. నీ కట్టిచింత వలదు. నీజనకాదుల కర్థం బగురీతి వారికిని, నీకు సంతోషం బగురీతి నీకును నర్థద్వయంబుం గల్పించి వచియించినవాడు. ఎఱింగినదాన వగుటచే నీ కీయర్థంబు తేటంబడియె కాని యొరు లీయర్థంబు గ్రహింపం జాలరు. ఈపలుకు లితరులు విని రనుశంక యావంతయును మనంబున నుంపకుము. నాట్యావసానసమయప్రార్థనంబునకై పలికినపలుకు లగుటచే రాజుచే సన్మానింపంబడి విడిది కనుపంబడుచున్నవా" డని రాక్షసేయుం జూపిన ప్రభావకారింగ విదుషి చమత్కారపరిసంగంబును వీనులవిందుగ నాలకించుచు రాగన

తంబుగ నివాసంబున కరిగి ప్రియసమాగమకాంక్షచేత నూట లూరుచుండ ప్రద్యుమ్నుం డును సమాగమకాంక్షచే రహస్యంబుగ ప్రభావతియంతిపురంబునకుం జని మక్కువచేఁ దనకుఁ దక్క నెంచినచక్కరబొమ్మచక్కదనము ప్రత్యక్షముగఁ గాంచి సొక్కి యా యిందీవరదళాక్షిని శుచిముఖీరాగవల్లరులసమక్షంబున గాంధర్వవిధానంబున హంసి "ప్రియంముహూర్త న్సుముహూర్తోస్తం" చనఁ బరిగ్రహించి నాఁటిమొద లామద వతితో సంసారసౌఖ్యంబున నోలలాడుచుండ, చంద్రవతీగుణవతులు తమపతులతోఁ గలయుక కుపాయంబు గానక శుచిముఖితోఁ దెలుప, వారలకోర్కి నెరవేర్పఁ దలంచి ప్రభావతీదర్శనమిషచే ప్రభావతి లలిత మగుప్రియసమాగమవేషంబు చక్క దిద్దుకొనక మున్న వెంటఁ గొని రా, వార లామెచందంబును గాంచి సందియంబు మది గదురఁ గ్రమంబువఁ బురుషునితోఁ గలసినక్రమంబు గనుపట్ట నొండొరులమొగంబులుఁ జూచు కొని నర్మవాక్యంబులచే నాలీలావతిని హేళనంబుఁ జేయుచుండ ప్రభావతి విషణ్ణవదనం బుతో భయలజ్జాలోలయై ప్రత్యుత్తరం బేమియుం దోపక యుండ మరాళి యామెకు దనచెలియండ్రరహస్యంబు తెలిబుచ్చ కున్న ప్రభావతి తలంకపాటు వీడకుండుటయే గాక వీరియభిమతము గూడ నెరవేరఁబోదని విచారించి యిట్లనియె. "అతివలారా! ఏల యీలీల హేళనంబుఁ జేసెదరు? మీరు చదివినచదువె యామెయుఁ జదివినయది. మీకంటె వయోవృద్ధురాలు గావున పెద్దపిన్నవరుసచే నామెకోర్కి మొదటఫలించినది" యనుటయుఁ బ్రభావతి తెలివిఁ జెంది హంసిం జూచి "యేమేమీ! వీరలగుట్టును నీచేఁ జిక్కినదియా? దాని నామూలంబుగ నాకెఱింగించు" మనుటయు, హంసి తన్నధిక లజ్జాభయంబులచేఁ గనుసన్నలచే వల దని వారించుచున్న చంద్రవతీగుణవతుల నాలోకించి వచియింప శంకించుటయు, రాజనందన తనపై నాన లిడుచు విడువక పీడించుచుండ మరాళి వారల నవలోకించి "మీర లెంత దాచినను బయలుపడక మానదు. తీగఁ దీసిన డొంక కదలు ననుట మీరు నెఱుంగుదురు గదా. ఆన పెట్టి యడుగు చుండ దాచు టెట్లు?" అని ప్రభావతితోఁ బ్రద్యుమ్నునిలేఖ సంతరించుకొని వచ్చిన చిలుకసుద్దులు మొదలుకొని వారియత్నంబు సకలంబును జెప్పినఁ బ్రభావతి నవ్వుచు సిగ్గునఁ దలలువంచినముద్దియలం గని "ముచ్చలారా! మీరహస్యంబును గప్పిపుచ్చి నన్ను హేళనఁ జేయుచుంటిరే! మీరును నాతోడిదొంగ లైతిరి. మిన్నకుండుఁ" డన నాయిం తికి శకుంతకాంత యిట్లనియె. "లలనా! వీరును నీతోడివార లె గావున నీవు పూనికొని

నీప్రియునితోఁ జెప్పి రప్పింపవేని వారికోర్కె కొనసాగదు. నీవు పతితో నీయంశము వచియింప సిగ్గుపడి మానిన నేఁడె నేను నీవల్లభునితోడఁ జెప్పెద" ననఁ బ్రభావతి యంగీకారసూచకంబుగ కనుసైగ సేయ గ్రహించి సునాభతనయలం గాంచి "ప్రభావతికిఁ బతి యైనవాఁడు కమనీయుం డగుదివ్యపురుషుం డగుటం జేసి యాతనియనుగ్రహంబునం దక్క తక్కినయుపాయంబుల నీయంతిపురంబు మీవరులు చొర ననువుపడ దని యెఱింగినదానఁ గావున నిట్లు పలికితిని. ఇఁక మనమునం గలకొందలంబును మాని కొంగుముడివేసికొనుఁ డిదే నేటిమాపటికి మీపతులతో మిమ్ముఁ గూర్చెద" నని పలికి లజ్జాసంతోషంబులతో ముదమందువారిని నిజనివాసంబుల కనిపె. ఈవిధంబున హంసాంగన యామిందుబోఁడుల నమ్మించినదియై నాటిరాత్రి యాదవులవిడిదికిం బోయి యేకాంతంబున ప్రద్యుమ్నగదసాంబుల నొక్కచో నిలిపి "మీయందఱును దలాయొక కార్యంబు గలిగి వచ్చితిరి గావున మీమీకార్యంబులు నెరవేరినఁ గాని నాకస్వామి కనుకూలంబు కా" దనుటయు, వారు మువ్వురు "తలాయొక కార్యంబు కల దని వచియించె. నావలె గడమయిద్దఱును నిజార్థంబు కల దేమో?" యని తమతమమనంబుల సమంబుగఁ దలపోయం దొడంగిరి. శుచిముఖియు వారియభిప్రాయంబు లెఱింగినది గావున "మీమీ ప్రత్యేకార్థంబులు మీలోఁ బ్రతివారికిని దెలియ వేమొ? వినుం డని వారలం గోరినవనితల తెఱంగును వారిప్రేమలవిధంబును వివరించి ప్రద్యుమ్నునిం జూచి "నీ వొక్కండ విందుఁ గడునేర్పరివి. కావునఁ గాంతాసంయోగంబుఁ గాంచితివి. తక్కినవా రాతురతతో సతులం గలియఁ దొరవఁ గానకయున్నవారు. వారలకార్యసాధనంబు నీహస్తగతంబున నున్నది. కావున నీ వందులకుఁ దగినయుపాయం బూహింపు" మనియె. అప్పుడామువ్వురు తమతమరహస్యంబులు వెలువడిన వని నవ్వుకొని యొకరి నొకరు "నీవు హాసవుకార్యానుసరణబుద్ధిచే వచ్చితి వనుకొంటిని. ఇదెయా విశేషం" బని యెత్తిపొడువ, నాతండు "నీవును దానినిమిత్తమే వచ్చితివి గాఁబోలు! మేలు! మెచ్చుకొనవచ్చు" ననిన, "మఱి నీ వెందులకో" యని సరాగంబు లాడుచుండ, ప్రద్యుమ్నుండు శుచిముఖిం జూచి "నీవు వెంటనె సునాభతనయలకడకుం జని మీహృదయేశ్వరు లిదె వచ్చెద రని యారడింపు" మని యనిపి తానును గదసాంబుల నారాత్రి తాను జనుచున్నరహస్యమార్గంబున దానవాంతఃపురప్రవేశంబుఁ జేయించిన వారును దమ్ముఁ గోరియున్నవరవర్ణినుల గాంధర్వవివాహంబునం బరిణయం బై సకలవిధసుఖంబులం బడ

లయు మ నప్పటప్పటికి నవీననాటకంబుల రసయుక్తంబుగఁ బ్రయోగించి వజ్రనాభుని వశవర్తిగాఁ జేసికొని తమ్ము వరించినపద్మగంధులతో వనవిహారజలక్రీడావినోదంబులఁ గాలయాపనంబుఁ జేయుచుండఁ బ్రభావతికి గర్భోత్పత్తిచిన్నె లంకురించి క్రమంబుగ నవమాసములు గడచినయనంతరం బొక్కశుభలగ్నంబునఁ దేజోవిరాజితుం డగునొక్క కొమరుండు గలిగిన, నాతనికి ప్రభావంతుం డని నామకరణంబుఁ జేసి యతిరహస్యంబుగ నంతిపురియందు రక్షించుచున్నంత చంద్రవతీగుణవతులును గ్రమంబున నవమాసంబులు గడచినయనంతరంబున నొక్కసుముహూర్తమందు సకలలక్షణలక్షితు లగుకుమారులం గన వారలకుఁ గ్రమంబుగ చంద్రప్రభుం డనియు, గుణవంతుం డనియు నామకరణంబులఁ జేసి భద్రంబుగఁ బెంచుచుండ వారును నానాట నల్లారుముద్దుగఁ బెఱుగుచు విద్యావినయవివేకసంపన్నులై ధనుర్విద్యావిశారదులై వరలుచుండ వజ్రనాభుండు వారల సమాచారంబును దాదులమూలంబున విని యుగ్రుండై సభాసదులం గలయం జూచి "దానవముఖ్యులారా! కంటిరా! కాలవిపరీతక్రమంబు. ముప్పు లెవ్వరో దానవాంతఃపురద్రోహంబున కొడిగట్టిరి! ఏమి వారికంతకావరము! దండధరునివాతఁ బడి యైనను దప్పించుకొన నొప్పును గాని నాకంటఁబడి తప్పించుకొనిపోఁగలరే? వినాశకాలము ప్రాప్తించుటచే నిట్టికార్యంబునకు సాహసించిరి. ఎందుఁ బోఁగలరు? సుర లైనయెడ నేఁడు నాకమునకు ప్రళయము సంభవించిన దని నమ్ముఁడు. నాగకులజు లైన పాతాళంబు పాడైన దని తలంపుఁడు. నరు లైనచో వారిపాట్లు నక్కలకును కుక్కలకును గూడ నుండఁబో దని యెంచు" డని ప్రతాపంబులం బలుకుచు తలవరి యగు భీమబలుని రావించి "నీ వేగి యంతఃపురద్రోహు లగుతుచ్ఛులఁ బ్రాణంబులతోడం బట్టి తె" మ్మని యానతిచ్చుటయు నాతండు వోయి రాకుండినఁ గ్రమంబున దండనాయకుని దళవాయిని నంపి పోయినవారిరాకఁ గానక పదతాడితభుజంగంబువడువున రోజుచు తనలోఁ దా నిముడక కార్చిచ్చువిధంబున మండిపడుచు పోయినవారు వారలఁ దొడ్కొనిరా కుండిన వారిసిరంబులం గొట్టి కోటగుమ్మమునకుఁ గట్టింతు నని శపథంబు జేసె. అనంతరంబు వజ్రనాభుండు కోపాటోపంబునం గను లెఱ్ఱవాఱఁ దనతమ్ముఁ డగుసునాభునిం బిలిపించి సైన్యంబును సమకూర్చి రథతురంగమాతంగంబులతోడం గదలి సేనానాయకుల బహువిధంబుల హెచ్చరించుచుఁ గన్యకాభవనప్రాకారంబు చుట్టుముట్టుకొనిరి. అప్పుడు తమవిడుదులలో నున్నప్రద్యుమ్నగదసాంబులు మన మీయెడ నంతఃపురప్రవేశంబు

# ఏడవ ప్రకరణము.

## ప్రమాణగ్రంథము — ఈశ్వరప్రత్యాదేశము.

ప్రతిమతమందును ప్రమాణగ్రంథ మొకముఖ్యాంగముగా నున్నది. హిందూమతమునకు ఋగ్యజుస్సామాథర్వణములనెడుచతుర్వేదములు ప్రమాణములు. మహమ్మదీయమతమునకు ఖొరానును, పారసీమతమునకు జెండవస్తాయును, క్రైస్తవమతమునకు బైబిలును ముఖ్యప్రమాణములై పరగుచున్నవి. ఈమతస్థు లందఱు తమమతగ్రంథములను ప్రమాణములనుగాఁ జేకొని తమధర్మజీవనమును జరుపుకొనుచున్నారు. "కావున బ్రాహ్మసమాజముయొక్క ప్రమాణగ్రంథ మెద్ది? ఏగ్రంథము ననుసరించి బ్రాహ్మమత మేర్పడినది?" అని యెల్లమతావలంబులును సామాన్యముగాఁ బ్రశ్నించెదరు. "సత్యమ్ శాస్త్రి మనశ్వరం" సత్య మొక్కటియే యనశ్వర మైనశాస్త్రము. సత్యమే యెప్పటికిని మనుజులకుఁ బ్రీతిపాత్రమై యొప్పుచుండుటచే బ్రాహ్మసమాజము సత్యమునే పరమ ప్రమాణముగా నంగీకరించుచున్నది. తదితరము లయినగ్రంథప్రమాణములను బ్రాహ్మసమాజము నిరాకరించును. ఏపుస్తకమేని ప్రమాణ మయినయెడల నందలియేయంశమును గూర్చి సందియము తోఁచినను, తన్మతముయొక్క ప్రాశస్త్యమునకే న్యూనత సంభవించును. అక్కారణముచే నేమానవులచేతనో, యేకాలమునందో, యేభాషయందో, రచియింపఁబడిన యెట్టిమతగ్రంథములను బ్రాహ్మమతము ప్రమాణములనుగా సమ్మతింపక, యెవ్వరిచే బోధింపఁబడినను, నేకాలమునందు ప్రకటింపఁబడినను, నిత్యమై సర్వసాధారణ మైనసత్యమునే యమోఘప్రమాణముగా స్వీకరించుచున్నది.

'సత్యమును మనము తెలిసికొను టెట్లు? ఆసత్యగ్రహణమున కాధారము లెవ్వి?' అనుప్రశ్నలు విచారణీయములు. ప్రతిమతమును సత్యమునకే బద్ధమై యున్న దనియు, వేదాదిగ్రంథములమూలమునఁ గాక సత్యము నెఱుంగుటకు మార్గాంతర మిం కేమి యుండఁగల దనియుఁ గొందఱకు సంశయము కలుగవచ్చును. అందున కొక్కసమాధానము గలదు. ఎవనినుండి సకలమహర్షులును, ప్రవక్తలును, తమయుపదేశములను గ్రహించిరో యెవ్వానిచే సమస్తప్రమాణగ్రంథములును బ్రేరేపింపఁబడుచున్నవో, యట్టిమహాప్ర

సేయక తడసిన నీబెడిదంపురక్కసునియక్కజంపు మొక్కలము కుమారులకు నోర్వ శక్యంబు గా దని తా మిదివఱకు పోవుచుండురహస్యమార్గంబున భవనంబు జొచ్చి భయంబు వెంపున నొక్కచోటనే చేరియున్న తమకళత్రింబులకొందలపాటును దీర్చి రాక్షససంహారంబు గావించి చనుదెంచినకుమారుల ధైర్యసాహసంబుల ననేకభంగులఁ గొనియాడుచు మెచ్చుకొనిరి. అనంతరంబు ప్రద్యుమ్నుండు ప్రభావతిం గాంచి యిట్లనియె. "జలజాక్షీ! నీజనకుండు నిర్వక్రపరాక్రమంబునఁ గదలివచ్చి చుట్టుముట్టియున్నవాఁ డీతరుణంబున యుద్ధంబునకు సిద్ధం బైనఁ గాని ప్రమాద మాపాదిల్లక మానదు. పోరాటము సామాన్యంపుసంగతి గాదు. దిగినవెనుకఁ దలంచినచందమునఁ గూడివచ్చు నదియును గాదు. ఎటు వోయి యెటు వచ్చునో యెవ్వరికిని దెలియదు. సమయంబు జిక్కినయెడ నూరక విడుచువారము కాము. కావున నీవు శోకంబున మునింగెదవేని నేఁ జూడఁ జాల. నీజనకుని చొప్పు దలంచినవో హతుం డైనఁ గాని మనపైఁ గలచలంబు మానఁడు. చెప్పినమాటను విని గ్రహించుపాటి తెలివి గలవాఁడును గాఁడు. రణంబు తక్క మఱియొకమార్గంబును నాకుఁ దోచుట లేదు. ఏమి సేయుదు?'' అని విచారించుచున్నంత ప్రభావతి భర్తకు మాటాడుటకుఁ దోచక దిక్కులు పరికించునవసరంబునఁ దమ్ము నిర్మూలింప నేతెంచినసైన్యసమేతుండగుతండ్రినిఁ గనుంగొని తమ్ముఁ గాచికొనుటకు వేఱొకతోవ వెదకినఁ గనుపట్టఁజాలక పితృవత్సలతను బాఱఁదోలి మూలనున్న కృపాణంబును గొనివచ్చి భర్తకిచ్చి "యనుమానంబును మాని దానవపతి నిర్మూలనంబుఁ గావింపు'' మని పలికిన ప్రద్యుమ్నుండు సంతసిల్లి గదాదులను కాంతాత్రియంబును కుమారులసహితంబుగ రహస్యమార్గంబున వెలుపల నిల్పి వేగంబునఁ జనుదెంచి నిజసతిచే నొసంగఁబడిన కృపాణంబును ధరించి భవనంబు వెలువడి రాక్షసశిరంబులను దుల్లించుచు వీరవిహారంబుచేఁ దనపటుత్వంబును జూపుచు సేనల జిందరవందఱఁ జేయుచుఁ గోట చుట్టుముట్టుకొనియున్న దానవబలమును నాశనంబుఁ జేయుచుండ సైన్యంబును బురికొల్పుచు వెనుదియ్యువారికి రోషంబు పుట్ట "పిఱికిపందలారా! వెన్నిచ్చి ప్రాణంబు లిప్పుడు కాపాడికొనినను శాశ్వతంబులు కా వనుసంగతి మఱచిపోకుఁ'' డని బిగ్గరగ నఱచినను తీవ్రపరాక్రమంబున వెలుంగుచున్న ప్రద్యుమ్నధాటికి మిగిలినసేన తొలంగ వజ్రిసాభుం డాతనిం దాకి యిట్లనియె.

దేశకుఁడే, యాయాదికారణుఁడే బ్రాహ్మసమాజమునకు సత్యోపదేశమును జేయు చున్నాఁడు. వేదరచనకు నతఁడే గదా యాధారభూతుఁడు! ఖోరాను మున్నగు నితరమతగ్రంథములకును నతఁడే కదా ప్రేరేపకుఁడు! సకలమతములకును, సమస్తసత్యములకును నతఁడే కదా మూలకారణుఁడు! అఖిలమతస్థులును దమకు భగవంతుఁడే సత్యమును బ్రకాశింపఁజేసినట్లు ప్రకటించుచున్నారు. ఋషులును, జ్ఞానులును, ఏసునాథుఁడును, మహమ్మదును, వేదగ్రంథస్థములై యున్నతమయుపదేశములను పరమేశ్వరుఁడే తమ కనుగ్రహించినట్లు నుడివియుండిరి. ఈప్రమాణగ్రంథముల యొక్క గాని, యీయుపదేశములయొక్క గాని యధికారము నొప్పుకొనుటకు మున్ముందు దేవుఁ డొకఁడు గలఁ డనియు, నతఁడు పవిత్రుఁ డనియు, మానవులను ధర్మబోధచేఁ బావనులను జేయ నిచ్ఛ గలవాఁ డనియు మనము విశ్వసింపవలసియున్నది. అట్టిచో మతజ్ఞానమును బడయుటకు ప్రవక్తలే గాక, పవిత్రగ్రంథములే గాక, వీనిని మించి శ్రేష్ఠమై ప్రత్యక్షమైనమఱియొకయుపాయము గల దని యెల్లరకును దెల్లము గాకమానదు. ఈశ్వరజ్ఞానమును సాధించినప్రవక్తలయందును, ఈశ్వరదత్తము లయిన గ్రంథములయందును విశ్వాస ముంచుటకుఁ బూర్వము ప్రతిమానవుఁడును దనసహజశక్తుల మూలమున సర్వేశ్వరునిఁ దెలిసికొని యతనియందు విశ్వాస ముంచవలయును. దేవుని యునికినిఁగూర్చి యెఱిఁగినవాఁడు, ఆతనిసద్భావమును దెలిసికొనినవాఁడు, ఆతనినుండి యెట్టియుపదేశమును నైనఁ బొందుటకు నర్హుఁడుగాఁ నెంచఁదగియుండును. కాని హిందూమత మాదిగాఁ గలప్రాచీనమతస్థులు భగవంతుఁడు మతసత్యముల నెవరో కొంద అకు మాత్రమే యుపదేశించియుండె నని నుడువుదురు. అటు లయినచోఁ బరమేశ్వరుని గుఱించినయాసత్యముల నాపుణ్యపురుషు లెట్లు గ్రహింపఁగలిగిరి? మానవుల కందఱకు సామాన్యముగాఁ గలసహజశక్తులమూలముననా? లేక విశేషశక్తు లేవి యయిన వారి కుండెనా? సర్వజనసాధారణము లైనశక్తులవలననే యైనచో, నెల్లవారును నాధర్మముల గ్రహింపఁగలిగియుందు రని యొప్పుకొనక తప్పదు. సకలేతరమనుజులకును లేనిదివ్యశక్తు లేవైన వారి కున్నచో, నట్టిశక్తులను గుఱించియు, నామహాత్ములనుగూర్చియు జనుల కెల్లప్పుడు ననుమానముగనే యుండునని రూఢిగాఁ జెప్పవచ్చును. లోకములో నెందఱో తమకు భగవంతుఁడు ప్రత్యక్షమై మహత్తరము లయినశక్తుల ననుగ్రహించె నని జనులను నమ్మింపఁ జూచుచుండుట మన మెఱుఁగుదుము. అక్కడక్కడఁ గొందఱు వారిమాటలను నమ్మి పాదపూజలు చేసినను, వివేకవంతులు వారిని మొట్టమొదట మోసగాండ్రనుగా

నుండి మహాప్రవాహమువలె నిప్పటికిని బ్రహ్మముఖమునుండి వెడలుచున్నది. ఏ సినాయి పర్వతశిఖరమునందో యేసరస్వతీనదీతీరమునందో, యేజీససునకో, యేమహమ్మదునకో దర్శన మిచ్చి కొన్నిసత్యముల నుపదేశించి యనంతర మూరకున్నవాఁడు గాఁడు. నిత్యుఁడై, సర్వవ్యాపకుఁడైనయాపరమేశ్వరుఁ డనవరతము మానవులసమస్తశక్తుల ను త్తేజింపఁ జేయుచు నొకయుగమునకంటె మఱియొకయుగమునందుఁ దనమహిమలను మఱింతయెక్కువగాఁ బ్రచురించుచున్నాఁడు. ఓహో! నిర్మలమానసంబులోఁ దన కొఱకై ప్రతీక్షించిన యెవ్వరి కాతఁడు ప్రత్యక్షము గాక యుపేక్షించెను? మహాభక్తులమాట యటులుండ, నీశ్వరవాక్కుల నాలకించి తమజీవయాత్ర నానందముతో గడపెడుసామాన్యభక్తు లెందఱు లోకమున నున్నారు గారు!

జీవాత్మయే యీశ్వరునిమహోత్తర మైనదేవాలయము. మానవుల కాతఁడు హేతుజ్ఞానమార్గమునను, అంతరాత్మద్వారమునను, నధ్యాత్మికజ్ఞానమూలమునను దన ప్రజ్ఞను వెల్లడించుచుండును. ఏపురుషాధికారమును గాని, యేగ్రంథాధికారమును గాని మత మాధారము చేసికొని యుండలేదు. మనుష్యునియొక్కమతప్రకృతియే సమస్తమతములకును శాశ్వతమైనపునాదియై తనరారుచున్నది. మతసమాజములు మాఱవచ్చును. వేదములు పురాతనములై ప్రమాణములుగా నంగీకరింపఁబడకపోవచ్చును. కాని మానవుఁడు మానవుఁడుగా నున్నంతకాలము నేదియో యొకమతమును నవలంబింపక యుండఁజాలఁడు. ఈశ్వరజ్ఞానమునందు మనుజునకుఁ గలసహజానురాగమే మతవిశ్వాసమునకు హేతుభూతమై యలరుచున్నది.

అయినను ప్రమాణగ్రంథము లీశ్వరచోదితములు గా వని బ్రాహ్మసమాజ మెన్నటికిని జెప్పదు. వేదములయందును, ఖొరానునందును, బైబిలునందును, తదితరగ్రంథములందును గలసత్యము లన్నియు నీశ్వరోపదిష్టము లనుటకు సందేహము లేదు. బ్రహ్మజ్ఞాన మంతయు నెద్దియో యొకజాతివారికే యుపదేశింపఁబడె నని గాని, యెద్దియో యొకగ్రంథమునందే యున్న దని గాని బ్రాహ్మసమాజము సమ్మతింపదు. ఎవ్వరో యొకమతకర్తకే, యొకమతసమాజమునకే యీశ్వరజ్ఞానము గలిగె నని కూడ బ్రాహ్మసమాజ మంగీకరింపదు. గ్రంథగౌరవమునుబట్టి సత్యమున కాదరము గలుగ దనియు, సత్యగౌరవమునుబట్టి గ్రంథమున కాదరము గలుగు ననియు బ్రాహ్మసమాజముయొక్క నిశ్చితాభిప్రాయము. సత్యము లుండుటచేతనే వేదగ్రంథ మైనది, గాని వేదగ్రంథ మని పేరు పెట్టుటచే నందలిసంగతు లన్నియు సత్యములు గాలేదు. పురాతనమతములు తమపుస్తక మొక్కటియే ప్రత్యేకముగా నీశ్వరదత్త మైన దనియు, నందలివాక్యము

భావించి పరిశోధించుచుందురు. జాగరూకతతోఁ బరీక్షించినమీఁదటఁ గపటవేషధారులుగా నిర్ణయింపఁబడినమహాత్ములఁ బలువుర మన మెఱుంగుదుము. ప్రజలు వారిపట్టునఁ గనఁబఱచెడునవిశ్వాసమున కొక్కహేతువు గలదు. జ్ఞానసంపాదనమునిమిత్తమై నిష్పాక్షికబుద్ధితో సమస్తమనుష్యులకును పరమేశ్వరుఁడు గొన్నిశక్తులఁ బ్రసాదించియున్నాఁడు. ఎవ రేవిషయమును జెప్పినను బ్రతిమానవుఁడును స్వీయసహజశక్తులద్వారమునఁ దా నార్జించుకొనినజ్ఞానముతోడను, లోకానుభవముతోడను బోల్చి చూచుకొనును. అట్లు పరీక్షించినపిమ్మట వాస్తవముగాఁ దోఁచినపక్షమున నావిషయమును విశ్వసించును. లేనిచో ననుమానించి నిరాకరించును. ఇక్కారణముచేతనే దివ్యప్రభావసమేతుల మని చాటుకొనెడు నెల్లకపటపురుషులయొక్కయు కల్లబొల్లిమాటలచే మోసపడక జనులు కొంతవఱకు నిలువఁగలుగుచున్నారు. అంతమాత్రముచే యథార్థప్రజ్ఞాధురంధరు లగువారుచితగౌరవమును గాంచుట లే దని మన మెన్నటికినిఁ దలంపఁగూడదు.

ఈశ్వరజ్ఞానమును గడించుటకు నలోకసామాన్యము లగువిశేషశక్తు లక్కఱ లేక పోయినను, నొక్కసంగతినిమాత్ర మెవ్వరును శంకింప వీలు లేదు. ప్రపంచములో ననేకశాస్త్రములు వెలసియున్నవి గదా! ప్రతినరుఁడును నాశాస్త్రముల నభ్యసించుటకు స్వాతంత్ర్యమును గలిగియున్నాఁడు. అయినను నెల్లవారును నావిద్యలలోఁ బ్రావీణ్యమును గాంచఁ గల్గుచున్నారా? మిక్కిలి స్వల్పసంఖ్యాకులు మాత్రమే యాశాస్త్రములలోఁ దగినపాండిత్యమును గడించి వాసి కెక్కుచున్నారు. ఎవరు తచ్ఛాస్త్రజ్ఞానమును బడయఁగలశక్తి నుచితరీతిని వృద్ధిఁ జెందించుకొనెదరో, వారు మాత్రమే యాశాస్త్రమునందు నైపుణ్యమును సాధింపఁగలుగుదురు. అటులనే యీబ్రహ్మవిద్యావిషయమునందును విశేషసాధనము చేఁ దమయాధ్యాత్మికశక్తులను బెంపొందఁజేసికొనినవారు మాత్రమే పరబ్రహ్మమునుగుఱించి విశేషజ్ఞానమును సంపాదింప సమర్థులై యుందురు. అంతియే గాని పూర్వ మెవ్వరికో తప్ప యిక్కాలమునం దట్టిబ్రహ్మజ్ఞానము గలుగ దని వాదించుట యతిసాహసము. అసత్యము.

పయినిఁ జూపినహేతువులనుబట్టి బ్రహ్మజ్ఞానమును సంపాదించుటకు సకలమానవులకును వారివారిసామర్థ్యమునుబట్టి వీలు గల దని కరతలామలక మగుచున్నది గదా! అందుచే నెవ్వరికో యేదోయొకకాలమునందు సాక్షాత్కారుఁడై భగవంతుఁడు తనను గుఱించినధర్మములను బోధఁ జేసె నని యెంచక, సర్వదేశములయందును సర్వకాలములయందును, సర్వజనులకును దనహితోపదేశముల నెఱిఁగించుచుండు నని బ్రాహ్మసమాజికుఁడు దృఢముగా నమ్ముచున్నాఁడు. సత్యప్రకాశన మంతము లేక యనంతకాలము

లన్నియు నమోఘము లనియుఁ బ్రమాణము లనియు నుగ్గడించును. ఆగ్రంథములో నున్నది యెల్ల యథార్థ మనియు, నందులో లేని దెల్ల యథార్థము గా దనియుఁ దన్మతస్థులు నుడువుచుందురు. ఇట్లనుటవలన దుర్లంఘ్యము లైనయనేకానర్థములు సంభవించినవి. ప్రప్రథమముగా దినదినాభివృద్ధిఁ గాంచుచున్న ప్రకృతిశాస్త్రపరిజ్ఞానమునకును, నమోఘసత్యములుగాఁ బ్రకటింపఁబడినయాగ్రంథస్థవిషయములకును వైరుధ్యము కలిగినది. నూతనశాస్త్రపరిశోధనములప్రకార మందలియనేకాంశములు సత్యవిరుద్ధము లని నిర్ధారణ చేయఁబడినవి. ఇవి యటుండఁ బ్రతిమతస్థుఁడును దనగ్రంథమే భగవద్దత్త మనియు, నమోఘప్రమాణ మనియు, నందలివిశ్వాసమే మోక్షైకసాధన మనియు నొక్కి వక్కాణించుచుండును. ఇట్టిసందిగ్ధసమయములో సత్యమతార్థి యగువాఁ డేగ్రంథము నందు విశ్వాస ముంచవలయును? ఒకపుస్తకమునందుఁ బ్రశ్నింపక నమ్మక ముంచినచో నితరగ్రంథములమాత్ర మేల నిరాకరింపవలయును? హిందువులవేదము నంగీకరించుట కెంతటిప్రబలకారణములు గలవో, యంతటిహేతుప్రాబల్యమే ఖొరాను బైబిలు మున్నగుప్రమాణగ్రంథముల నంగీకరించుటకును గలదు. ప్రమాణగ్రంథములలోఁ గూడ నిట్లు పరస్పరవివాదము వాటిల్లుచున్నది. పక్షపాతబుద్ధి లేనిసత్యాన్వేషి యీశ్వరప్రసాదితము లగుతనజ్ఞానశక్తులసాహాయ్యమున సన్మతమును, సద్గ్రంథమును నిర్ణయించుకొనును. అపుడు సత్యనిరూపణమునకు వేదగ్రంథములు సాధనములు గాక సర్వజనస్వాభావికము లైనబుద్ధ్యాదిశక్తులే యుత్తమసాధనము లయినవి గదా! బుద్ధి వికసింపనిబాలుఁడు పసితనమున జననీజనకులు చెప్పినవిషయముల నెల్ల విధేయముతో సత్యములుగా సమ్మతించి, వయోధికుఁడై జ్ఞానాభివృద్ధిఁ గాంచినకొలఁది తల్లిదండ్రులయొక్క వాక్యముల యాదార్థ్యమునుగూర్చి తర్కించునట్లు, మానవజాతియొక్క బాల్యావస్థలో వేదాదిగ్రంథములు ప్రమాణములుగాఁ బ్రశ్నింపక యంగీకరింపఁబడెను. కాని యిక్కాలమునందు వాని ప్రామాణ్యము శంకాస్పదమై చర్చింపఁబడుచున్నది. జ్ఞాన మభివృద్ధిఁ గాంచినకొలఁది నట్టిగ్రంథములు ప్రమాణములుగా నిలువక సత్యమే విశ్వాసపాత్ర మగు ననుటకు సంశయము లేదు.

ఒరగల్లుమీఁద రాచి సువర్ణముయొక్క వన్నెను నిరూపించుచందమున, నాయా గ్రంథములయొక్క సారాసార మందలిసత్యపటుత్వమునుబట్టి నిశ్చయింపఁబడును. వివిధ దేశీయులచే, వివిధమతావలంబులచే, వివిధయుగములయందు విరచితములై విశేషముగా వినుతింపఁబడి, గౌరవింపఁబడుచున్న యెల్లమతగ్రంథములను మానవకోటియొక్క యాధ్యాత్మికజ్ఞానధన మంతయుఁ బదిలముగా దాఁపురము చేయఁబడినయమూల్యాగారము

లనుగా బ్రాహ్మసమాజము భావించి యానందించుచున్నది. పశ్చిమదేశస్థు లుపదేశించినను, ప్రాగ్దేశస్థు లుపదేశించినను, ప్రాచీనులు బోధించినను, నవీనులు బోధించినను, సత్యము సర్వత్ర సమాదరణీయ మని బ్రాహ్మసమాజముయొక్క దృఢమైనవిశ్వాసము. ఇట్టిసమదృష్టితోఁ జూచినపుడు శాస్త్రవిజ్ఞానమునకు మతమునకుఁ గాని, యొకరివేదము మఱియొకరివేదమునకుఁ గాని యేమియు విరుద్ధభావ ముండనేరదు. పూర్వాచారబద్ధు లగుగొందఱుమతస్థులవలెఁ గాక బ్రాహ్మసమాజము విశ్వాసముతోడను, నుత్సాహముతోఁడను వర్తమానమునందు నడచుచున్ననూతనశాస్త్రజ్ఞానాభ్యుదయమును గాంచి యభినందించును. ఏశాస్త్రమునం దభినవజ్ఞానోదయము గలిగినను, నీశ్వరసాన్నిధ్యమును బొందుటకు మఱియొకసుకరమార్గ మేర్పడినట్లు బ్రాహ్మసమాజికుఁడు సంతోషించును. సత్యాన్వేషణఫలితముగా మానవునిచే రచియింపఁబడినప్రతిప్రమాణగ్రంథమును, ప్రతిలౌకికాలౌకికగ్రంథరాజమును కోటిసూర్యప్రభాభాసమానుఁ డగుసర్వేశ్వరునినుండి బయలువెడలెడునొకకిరణమువలెను, కాలబద్ధము గాక యనాదిగాఁ బరమేశ్వరునుండి ప్రవహించుచున్న ధర్మప్రవాహమునందలి యొకజలబిందువువలెను, శ్రవణానందకరముగా నతఁడు మనుష్యకోటికి వినిపించుచున్నమహాగానమునందలియొకస్వరమువలెను బ్రాహ్మసామాజికుఁడు భావించుచున్నాఁడు.

బ్రాహ్మసమాజముయొక్క వేదగ్రంథ మొకప్రదేశమునకుఁ గాని, యొకదేశచరిత్రకుఁ గాని సంబంధించినది గాదు. అది యొకభాషలో రచింపఁబడినదియుఁ గాదు. సకలజాతీయులయొక్క భాషోపభాషలయందు లిఖింపఁబడినదై యున్నది. ప్రకృతియందు భగవన్మహిమను బొడగాంచినను, దేశచరిత్రయందు నీశ్వరోద్దేశమును గనిపెట్టినను, నిజహృదయమునందు దేవునికల్యాణగుణాతిశయమును దెలిసికొనినను, నెక్కడ మానవుఁడు పరమేశ్వరుని నిర్వచనీయ మగుమహాత్మ్యమును గ్రహించి స్తుతించి యానందించినను, నక్కడక్కడనే బ్రాహ్మసమాజికునియొక్క వేద మేర్పడుచున్నది. ఈవేదము పురాతనమై, నూతనమునై, సర్వజనసామాన్యమై నిరంతరాభివృద్ధినిఁ జెందునదియై రాజిల్లుచున్నది. సకలమానవులచేతను బూర్వయుగములలో నార్జింపఁబడినయాత్మీయజ్ఞానధనము నంతయుఁ దనకు వారిచే దయాపూర్వకముగా నొసంగఁబడినదాయభాగముగా బ్రాహ్మసమాజము తలఁచుచున్నది. సత్యాన్వేషమునందు బ్రాహ్మసమాజము దేశకాలవర్ణభేదమును గాని, జాతిభాషాదిభేదములను గాని యించుకేనియుఁ బాటింపదు. బ్రాహ్మసమాజముయొక్క దేవుఁడు సర్వసాధారణుఁడు; వేదము సర్వసాధారణ మైనది. సర్వసాధారణమైన యిట్టిబ్రాహ్మసమాజమునకు నిరంతరాభివృద్ధియు సాధారణము గదా!

# *P. Subbaroy, Ayurvedic Pharmacy.*

## Sri Venkatesa Perumolkoil Sannithy, TANJORE.

అరగజా;—ఇది యింకొక విధమైన పరిమళద్రవ్యము. ఇది ప్రత్యేకముగా గాని గంధముతోనైనను గాని వుపయోగించవచ్చును. ఇది దేహమునకు పూసుకొనవచ్చును. ముఖమున తిలకము వుంచుకొనవచ్చును. మంచివుడుపులకు వస్త్రములకు చేతిగుడ్డలకు పూయవచ్చును. దీనివాసన చెప్పతీరదు. దీనియొక్క పరిమళం పూసుకొనినవెనుక మూడునెలలవరకు ప్రతినిత్యము స్నానముచేసినను వదలక దేహమునందే వాసనయుండును. వెల డబ్బి 1 కి అ. 8 లు 1 మొదలు 12 డబ్బాలవరకు వి. పి. చార్జి అ 5 ప్రత్యేకము.

**50.** అంబర్;—ఈసుగంధద్రవ్యము కొంత యెత్తుకుని దుప్పటాలు మొదలగు వస్త్రములకు వేసినయెడల పరిమళముగా నుండుటయే గాక పురుగులు పుట్రలు పట్టక యుండును. ముఖమునకు శరీరమునకు పూసుకొనినయెడల ముఖమున వచ్చెడు మొటిమలు పొక్కులు దేహమున పొడలు మచ్చలు గురుదు మొదలయినవి నివారించి ముఖమునకు తేజస్సునిచ్చును. తాంబూలముతోటి కొంచము వుపయోగించినయెడల మనసోత్సాహముకలుగును. దీనినే కొంచము స్నానముచేయు వేడినీళ్ళలో కలిపినయెడల నీళ్ళంతయు పన్నీరువలె సుగంధమైన వాసనగలిగి మనస్సును తృప్తిపరచి దేహశ్రమ నివారించును వెల డబ్బి 1 కి అణాలు 8. 1 మొదలు 12 డబ్బీలవరకు వి. పి. మొదలు శెలవులు అణాలు 5 ప్రత్యేకము.

ఇండియన్ పెరల్ పేస్టు;—ఇది మనోరమ్యమైన ఒకవాసనపొట్లము. వస్త్రముల పెట్టెలో నుంచినయెడల వాటికి మిక్కిలి ఉన్నతమయిన వాసనయొక్కటియే గాక పురుగులు చీడలు వస్త్రములలో చేరక కాచును. దీనియొక్క ఇంపయిన వాసన అనేకరోజులు పోకయుండును. వెల అ. 4. 1 మొదలు 12 పొట్లములవరకు వి. పి. చార్జి అ, 5 ప్రత్యేకము;

☞ ఇచ్చట తెలుపు మందులుగాక యితరము కన్నను తెలియవలెనన్నను ధరఖాస్తులు వుత్తరములు అరవము ఇంగ్లీషులో వ్రాయవలయును.

## పి. సుబ్బరాయి, ఆయుర్ వేద ఔషధశాల,

## శ్రీ వెంకటేశ పెరుమాళ్ళసన్నిధి, తంజావూరు.

కొనువారు ప్రక్కడబ్బాను జూచి కొనవలయును.



అనేకులు ప్రతిసృష్టిని జేయుచున్నారు.
పంచభాషి చీటిని జూచి కొనిన మోసము గలుగదు.
వేల సీసాల విక్రియము. లాభించకున్న
సొమ్ము తిరిగి ఇవ్వబడును.

# అమృతాంజనము

అన్ని నొప్పులకు సిద్ధౌషధము.

తలనొప్పులకు, కీళ్ళపోటుకు వాయువునొప్పులకు, పక్షవాతములకు, బెణుకులకు, వాపులకు, పార్శ్వనొప్పులకు, తేలుకాటుకు, ఉబ్బులకు, దగ్గుకు, శైత్యమునకు, పుండ్లకు మంచిమందు.

వేలమంది దీనిని పొగడి వ్రాయుచున్నారు. ప్రతిగృహమున నుండతగినది. వాడిన నిజము తెలియును. వెల సీసా 1కి 0–8–0 వి.పి.అ. 12




గజ్జి, దురద మొదలగు చర్మరోగములు ఈతైలమును నాలుగైదుసారులు రాచినతోడనే నశించును. రాచిన మంటయుండదు. వెంటనే పనిజేయును. వెల డబ్బి 1కి 0–6–0

## దంతచూర్ణము

దంతచూర్ణము—ఇది సువాసనగలిగి మనోహరముగ నుండును. దీనితో పండ్లను తోముటవలన పండ్లు తెల్లపడును, గట్టిపడును. నెత్తురుకారదు, పండ్లపోటు పోవును. వెల డబ్బీ 1కి 0-2-0 వి. పి. 0-6-0

కేశవర్ధని:—సువాసనగలనూనె. తలకట్టును పెంచును. వెల రు. 1-0-0 గజ్జికి తైలము:—గజ్జికి, చీడకు. మందులు, ప్రకటనలు. దొంకువోటు.—విలియంకంపెని, ఓక్‌లేను, బొంబయి, లేక

అమృతాంజనండిపో, పోర్టు బొంబయి.

SUPPLIMENT TO THIS ISSUE.

మంచిఅచ్చు! నూతనగ్రంథములు!

మంచికాగితము!! వంకెద్దు నాగయ్యాసన్సు, పూరాతనగ్రంథములు

# నాగరాజా ఆంధ్రబుక్కు డిపో,

బుక్కుసెల్లర్సు, జనరలుమర్చెంట్సు,

రాజమండ్రి, గోదావరిజిల్లా.

## ప్రసిద్ధాంధ్రనాటకములు.

| | | | |
|---|---|---|---|
| చిత్రనళీయనాటకము బళ్ళారిది | 1 4 0 | సంగీత జగన్మోహిని | 0 12 0 |
| విషాద సారంగధర డిటో | 1 4 0 | సంగీత సారంగధర | 0 12 0 |
| గయోపాఖ్యాననాటకము చి. ల. | 0 8 0 | సంగీత లాలుగోహారు | 0 12 0 |
| ప్రసన్నయాదవనాటకము డిటో | 0 8 0 | సంగీత గులేబకావలి | 0 12 0 |
| పారిజాతాపహరణనాటకముడిటో | 0 8 0 | సంగీత హరిశ్చంద్ర | 0 12 0 |
| పైమూడుకల్పిన క్యాలికో సంపుటము | | సంగీత పాశుపతార్జునము | 0 8 0 |
| | 1 12 0 | సంగీత సైంధవార్జునము | 0 8 0 |
| బొబ్బిలియుద్ధనాటకము శ్రీ. కృ. | 0 12 0 | సంగీత శశిరేఖ | 0 8 0 |
| విజయబొబ్బిలి ద్రో. శి. | 0 12 0 | సంగీత రుక్మిణీకల్యాణము | 0 8 0 |
| రంగరాయకదనసమాహారము | 1 0 0 | హస్తినాపురము | 0 8 0 |
| వేణీసంహారము వ. సు. | 0 15 0 | సుగుణమణి | 0 8 0 |
| వేణీసంహారము శ్రీ. కృ. | 0 12 0 | సంగీత చంద్రికాంత | 0 8 0 |
| అభిజ్ఞానశాకుంతల కం. వీ. | 1 0 0 | అభినవరాఘవము | 0 8 0 |
| శకుంతలనాటకము వ. సు. | 1 0 0 | ఉషాపరిణయము | 0 8 0 |
| సంగీత గయోపాఖ్యానము | 0 8 0 | పాండవజననము తి. క. | 0 9 0 |
| సంగీత శ్రీకృష్ణనిర్యాణము | 0 8 0 | పాండవప్రవాసము డిటో | 0 12 0 |

| | | | |
|---|---|---|---|
| పాండవవిజయము డిటో | 0 | 12 | 0 |
| పాండవ అశ్వమేధము డిటో | 0 | 12 | 0 |
| పాండవవుద్యోగము డిటో | 0 | 10 | 0 |
| సంగీత సావిత్రి | 0 | 4 | 0 |
| చంద్రమతీపరిణయము | 0 | 8 | 0 |
| విజయరాఘవము | 1 | 0 | 0 |
| ప్రచండచాణిక్యము | 1 | 0 | 0 |
| ప్రహ్లాదనాటకము | 0 | 6 | 0 |

## నవలలు.

| | | | |
|---|---|---|---|
| హేమలత | 0 | 8 | 0 |
| అహల్యాబాయి | 0 | 8 | 0 |
| రామచంద్రవిజయము | 0 | 8 | 0 |
| కర్పూరమంజరి | 0 | 12 | 0 |
| రాజస్థానకథావళి | 0 | 12 | 0 |
| డిటో రెండవభాగము | 0 | 12 | 0 |
| మహాపురుషులజీవితము | 0 | 12 | 0 |
| డిటో రెండవభాగము | 0 | 10 | 0 |
| డిటో మూడవభాగము | 0 | 12 | 0 |
| సౌందర్యతిలక 1,2, భాగములు | 1 | 0 | 0 |
| వినోదములు | 0 | 4 | 0 |
| డిటో రెండవభాగము | 0 | 4 | 0 |
| ప్రఫుల్ల ప్రసిద్ధి బెంగాలీనవల | 1 | 0 | 0 |
| కళావతీకల్యాణము డిటో | 0 | 12 | 0 |
| ఆనందమఠ | 0 | 12 | 0 |
| కపాలకుండల | 0 | 12 | 0 |
| అయితనోవా | 0 | 6 | 0 |
| పున్నాబాయి | 0 | 8 | 0 |
| ప్రేమసాగరము | 0 | 8 | 0 |
| నూర్జహాను | 1 | 4 | 0 |
| రాజసింహ | 1 | 4 | 0 |
| రాణీసంయుక్త | 0 | 12 | 0 |
| విమలాదేవి | 1 | 4 | 0 |
| కాంచనమాల | 0 | 8 | 0 |
| భువనమోహిని | 0 | 8 | 0 |
| వీరబలవినోదములు | 0 | 12 | 0 |
| బాలపాలక చరిత్ర | 0 | 12 | 0 |
| హేలావతి | 0 | 8 | 0 |
| ప్రభావతి | 0 | 8 | 0 |
| గృహకల్లోలనివారిణి | 0 | 8 | 0 |
| అంతఃపురోపన్యాసము | 0 | 4 | 0 |
| రాధారాణి | 0 | 4 | 0 |
| మృణ్మయి | 0 | 12 | 0 |
| సీతారామ | 1 | 4 | 0 |
| హాతింతాయి | 0 | 12 | 0 |

## చక్కనిపద్యకావ్యములు.

| | | | |
|---|---|---|---|
| ఆంధ్రమహాభారతము 7 వాల్యములు | 14 | 0 | 0 |
| డిటో రెండువాల్యములు | 10 | 8 | 0 |
| ఆంధ్రభాగవతము మంచికాగితం రెండువాల్యములు | 8 | 8 | 0 |
| డిటో రెండువాల్యములు | 6 | 0 | 0 |
| విజయవిలాసము | 0 | 8 | 0 |

| | | | |
|---|---|---|---|
| మనుచరిత్రము | 1 | 8 | 0 |
| డిటో మంచి పైండ్లు | 1 | 12 | 0 |
| ఉత్తరరామచరిత్ర | 0 | 12 | 0 |
| మొల్లరామాయణము | 0 | 10 | 0 |
| ప్రభావతీప్రద్యుమ్నము | 0 | 10 | 0 |
| భాస్కరరామాయణము | 3 | 0 | 0 |
| సటీకావిజయవిలాసము | 1 | 8 | 0 |
| రాఘవపాండవీయము | 1 | 12 | 0 |
| రాధికాస్వాంతతము | 0 | 8 | 0 |
| తారాశశాంకవిజయము | 0 | 8 | 0 |
| శ్రీనిణానందము | 0 | 10 | 0 |
| పాణిగృహీత | 0 | 13 | 0 |
| నానారాజసందర్శనము | 1 | 0 | 0 |
| దేవీభాగవతము | 3 | 8 | 0 |
| భోజరాజీయము | 1 | 4 | 0 |
| ప్రద్యుమ్నోపాఖ్యానము | 0 | 12 | 0 |
| బిల్హణీయము | 0 | 6 | 0 |
| శివలీలావిలాసము | 0 | 6 | 0 |
| సారంగధర చామకూరివెంకటకవి | 0 | 8 | 0 |
| హరిశ్చంద్ర శంకరకవి | 0 | 8 | 0 |
| అప్పకవిశశిరేఖ | 0 | 8 | 0 |
| భర్తృలహరి | 3 | 0 | 0 |
| డిటో సాదారకం | 0 | 12 | 0 |
| 3000 వేమనపద్యాలు | 2 | 0 | 0 |
| 1800 వేమనపద్యాలు | 0 | 12 | 0 |
| రశికజనమనోభిరామము | 0 | 12 | 0 |

| | | | |
|---|---|---|---|
| రుక్మిణీకల్యాణము కూచిమంచి | 0 | 8 | 0 |
| నీలాసుందరీపరిణయం డిటో | 0 | 8 | 0 |

## చక్కని నీతిశతకములు.

| | | | |
|---|---|---|---|
| సుమతీశతకము | 0 | 2 | 0 |
| నరశింహ్వాశతకము | 0 | 2 | 0 |
| దాశరదీశతకము సటీక | 0 | 4 | 0 |
| భళిరకరవేల్పుశతకము | 0 | 2 | 0 |
| సంపంగిమన్నశతకము | 0 | 2 | 0 |
| మల్లెలరామలింగశతకము | 0 | 2 | 0 |
| భద్రాద్రిరామశతకము | 0 | 2 | 0 |
| తాడిమిళ్లరాజగోపాలశతకము | 0 | 2 | 0 |
| వేణుగోపాలశతకము | 0 | 2 | 0 |
| కాంతాలలామశతకము | 0 | 2 | 0 |
| కృష్ణశతకము తిక్కనకవి | 0 | 2 | 0 |
| భోగినీదండకము బమ్మెరపోతన్న | 0 | 2 | 0 |
| మానసభోదశతకము | 0 | 2 | 0 |
| లోకపావనశతకము | 0 | 2 | 0 |
| భక్తచింతామణి | 0 | 4 | 6 |
| డిటో పూర్వకవిది | 0 | 2 | 0 |
| కోటిలింగశతకము | 0 | 2 | 0 |
| శ్యామలాంబశతకము | 0 | 2 | 0 |
| ఆనందశతకము | 0 | 2 | 0 |
| కవిచౌడప్పశతకము | 0 | 2 | 0 |
| గణికాగుణప్రవర్తనతారావళి | 0 | 2 | 0 |
| శ్రీనాథుని వీధినాటకము | 0 | 2 | 0 |
| శ్రీకాళహస్తీశ్వరశతకము | 0 | 2 | 0 |
| శ్రీకాళహస్తిలింగశతకము | 0 | 2 | 0 |

| | |
|---|---|
| శ్రీకాళహస్తీశ్వరశతకము | 0 2 0 |
| రామలింగశతకము సూరకవి | 0 2 0 |
| కస్తూరిరంగశతకము | 0 2 0 |
| జయరమా రామశతకము | 0 2 0 |
| చంద్రశేఖరశతకము | 0 2 0 |
| శివశతకము | 0 2 0 |
| మహాదేవశతకము | 0 2 0 |
| అనసూయ | 0 4 0 |
| ప్రియంవద | 0 4 0 |
| ద్రౌపతి | 0 4 0 |
| పతివ్రతాధర్మములు | 0 1 0 |
| బుద్ధనీతి | 0 1 0 |
| పతిభక్తి | 0 4 0 |
| కుటుంబసంరక్షిణి | 0 4 0 |

## స్త్రీలకుపయుక్తమగు గ్రంథములు.

| | |
|---|---|
| సునీతదేవిచరిత్రము | 0 4 0 |
| సుమిత్రచరిత్రము | 0 4 0 |
| పతివ్రతలుప్రథమభాగము | 0 6 0 |
| డిటో రెండవభాగము | 0 6 0 |
| డిటో మూడవభాగము | 0 6 0 |
| మూడు కల్పిన బైండు | 1 0 0 |
| శిశుసంరక్షిని | 0 4 0 |
| పత్నీహితసూచని | 0 6 0 |
| దాంపత్యరహస్యము | 0 8 0 |
| పద్మినీనాటకము | 0 8 0 |
| పున్నాభాయినాటకము | 0 8 0 |
| రసపుత్రవిజయము డిటో | 0 8 0 |

## కథలుయితరగ్రంథములు.

| | |
|---|---|
| వీరమతి | 0 4 0 |
| శివాజీ | 0 8 0 |
| స్త్రీలపాటలు మొదటిది | 0 12 0 |
| డిటో రెండవది | 0 12 0 |
| డిటో మూడవది | 0 12 0 |
| మూడు కలసినది | 2 8 0 |
| మంగళహారతులశతకము | 0 4 0 |
| డిటో స్వరములతో | 0 8 0 |
| స్త్రీలయెడ మనము గావించుపంచ మహాపాతకములు | 0 4 0 |
| చంద్రమతి | 0 4 0 |
| సీత | 0 4 0 |
| దమయంతి | 0 4 0 |
| కాశీమజిలీలు మొదటివాల్యము | 1 0 0 |
| డిటో రెండవవాల్యము | 1 0 0 |
| డిటో మూడవవాల్యము | 1 8 0 |
| డిటో నాల్గవవాల్యము | 1 8 0 |
| డిటో అయిదవవాల్యము | 1 0 0 |
| డిటో అనుబంధము | 1 0 0 |
| శంకరాచార్యచరిత్రము | 1 0 0 |
| అరేబియను నైట్సుకథలు | 2 8 0 |

యివిగాక రావుబహదూరు కందుకూరి వీరేశలింగంపంతులువారి గ్రంథములు వారితాలూకు 10 సంపుటములు వలయువారలు మా పేరను వ్రాసినయెడల వెంటనేసరసమైన వెలలకుపంపెదము.

